www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

బుధవారం | 22-10-2026 | సంపుటి: 15 | సంచిక: 122 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగాని సుగ్రీవుడు, 9441284503




## కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ నిర్ణయించింది

**అధికారంలో ఉన్న పార్టీ పక్కన చేరడం మజ్లిస్ నైజం**

**హైదరాబాద్‌ను సింగపూర్ చేస్తానన్న వ్యక్తి ఫాంహౌస్‌లో పడుకున్నారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**పెద్దమ్మ గుడి 11 ఎకరాల భూములు ఎంఐఎంకు: బండి సంజయ్**

**కాంగ్రెస్‌కు హామీల అమలుపై చిత్తశుద్ధి లేదు: రాంచందర్‌రావు**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ని ఎంఐఎం నేతలు నిర్ణయించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి ని ప్రకటించిన వెంటనే మజ్లిస్ నేతలు కలసి, తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారని ఆరోపించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పక్కలో చేరడం మజ్లిస్‌కు అలవాటేనన్నారు. కిషన్‌రెడ్డి మంగళవారం బీజేపీ అభ్యర్థి లంకెల దీపక్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా యూసఫ్‌గూడలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని మండిపడ్డారు. 'బీఆర్ఎస్ పనైపోయింది. ఆ పార్టీకి ఓటు వేస్తే మూసీలో వేసినట్లే. హైదరాబాద్‌ను లండన్, న్యూయార్క్, వాషింగ్టన్, సింగపూర్‌గా మారుస్తా అన్న వ్యక్తి ఫాంహౌస్‌లో పడుకున్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి,

(మిగతా 2వ పేజీలో)

# మావోలు లొంగిపోవాలి: సీఎం రేవంత్

**జనజీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి: ముఖ్యమంత్రి రేవంత్**

**రాష్ట్రంలో తీవ్రవాదులు, ఉగ్రవాదులు, మతతత్వ నేరాలు పెరగకుండా పోలీసుల కృషి భేష్**

**నిబద్ధతతో పనిచేసే అధికారులను ప్రభుత్వం గుర్తిస్తుంది... అమరుల కుటుంబాలకు అండగా ఉంటుందన్న సీఎం**

**పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి హాజరు**

**కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**



హైదరాబాద్: మావోయిస్టు ఉద్యమంలోని అజ్ఞాత నాయకులు జనజీవన స్రవంతిలో కలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం అందరికీ తెలుసునని, మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో పని చేసే అధికారుల కృషిని తమ ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు. మంగళవారం గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమర వీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి. పోలీసుల కృషితో ఇప్పుడవి దాదాపు లేకుండా పోయాయి. గ్రేహౌండ్స్ కమాండోలు సందీప్, శ్రీధర్, పవన్ కల్యాణ్‌లు సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందితే.. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్‌లాల్, నల్లగొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో

(మిగతా 2వ పేజీలో)



## పాత నేరస్తుడు రియాజ్ కాల్చివేత

**నిజామాబాద్ ఆస్పత్రిలో ఏఆర్ కానిస్టేబుల్ తుపాకీ లాక్కొని ఫైర్ చేసే యత్నం**

**తప్పని పరిస్థితిలో కాల్పులు జరిపాం: సీపీ సాయిచైతన్య**

**మృతుడు సీసీఎస్ కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు**

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి హత్యచేసిన పాత నేరస్తుడు షేక్‌రియాజ్ సోమవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పోలీస్ కాల్పుల్లో మరణించాడు. పరారీలో ఉన్న రియాజ్‌ను ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు పోలీసులు పట్టుకున్నారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 4వ అంతస్తులో ఖైదీల వార్డులో చికిత్స అందిస్తున్నారు. కాగా సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో వార్డులోకి సాధారణ తనిఖీల్లో భాగంగా ఏఆర్ ఎస్సై, ఏఆర్ కానిస్టేబుల్ మరో ఇద్దరు సిబ్బంది వెళ్లారు. గదిలో రియాజ్ తలుపులు, కిటికీలు పగులగొట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఏఆర్ కానిస్టేబుల్ రియాజ్‌ను బెడ్‌వద్దకు తీసుకెళ్లి పడుకోబెట్టాడు. అయితే రియాజ్ ఏఆర్ కానిస్టేబుల్ తుపాకీని లాక్కొని ట్రిగ్గర్ నొక్కే

(మిగతా 2వ పేజీలో)

# చివరిరోజు 189 నామినేషన్లు

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు మొత్తంగా 316 నామినేషన్లు దాఖలు**

**నామినేషన్లు వేసిన వారిలో ఆర్ఆర్ఆర్, ఫార్మాసిటీ భూ బాధితులు, రిటైర్డ్ ఉద్యోగులు**

**చివరిరోజు నామినేషన్లలో అర్ధరాత్రి వరకు 160 మంది దరఖాస్తులే స్వీకరణ**

**మిగిలిన వారి పత్రాలను నేడు స్వీకరించేందుకు అనుమతించిన ఈసీ**





## రేవంత్ సర్కారుకు బుద్ధి చెప్పండి

**జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించండి**

**మాజీ మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి**

శేరిలింగంపల్లి/బండ్లగూడ: (హైదరాబాద్): రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారుకు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గెలిపించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు కోరారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి లింగంపల్లి బస్తీ దవాఖానాను పరిశీలించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్షాకోట్‌లో హైడ్రా కూల్చివేతల బాధితుల దీపావళి పండుగలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు..బస్తీల ప్రజలకు ఇబ్బంది కలగవద్దని, గడప దగ్గరలోనే వైద్య సేవలు అందించేలా రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. అందులో 350 బస్తీ దవాఖానాలను ఒక్క హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు చేస్తే, ఇప్పుడు వాటిని నిర్వీర్యంగా మార్చారు. కనీసం బీపీ మీటర్లు కూడా పనిచేయడం లేదు. గతంలో బస్తీ దవాఖానాలలో 134 రకాల పరీక్షలను ఉచితంగా చేస్తూ 110 రకాల మందులు అందించే వాళ్ళం. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వీటికి సుస్తీ పట్టింది. ప్రస్తుతం 60 నుంచి 70 రకాల మందులే ఇస్తున్నారు. 40 రకాల మందులు సరఫరా చేయడం లేదు. వైద్య పరీక్షలు కూడా అన్నీ జరగడం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటి. సీఎం సొంత నియోజకవర్గంలోనే 108 సర్వీస్ సకాలంలో రాక, వైద్యం సకాలంలో అందక మనిషి

(మిగతా 2వ పేజీలో)

## సాగర్ కుడివైపున సీసీ కెమెరాలకు ఓకే

**తెలంగాణ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కృష్ణా బోర్డు**

**రాష్ట్ర ఇంజనీర్లు, సిబ్బందిని అనుమతించాలని సీఆర్పీఎఫ్‌కు లేఖ**



హైదరాబాద్: నాగార్జునసాగర్ జలాశయానికి కుడి వైపున ఏపీ భూభాగం పరిధిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) అనుమతిచ్చింది. ఇందుకోసం ఇంజనీర్లు, సిబ్బందిని డిసెంబర్ 31 వరకు ఏపీ వైపు ఉన్న డ్యామ్‌పైకి అనుమతించాలని సీఆర్పీఎఫ్ కమాండింగ్ అధికారికి మంగళవారం లేఖ రాసింది. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం నిర్వహణ ఏపీ పరిధిలోకి వెళ్లగా నాగార్జునసాగర్ తెలంగాణ నిర్వహణ కిందకు వచ్చింది. గతంలో ఏపీ పోలీసులు సాగర్ డ్యామ్ కుడిభాగంలోని సీసీ కెమెరాలను ధ్వంసం చేసినట్లు తెలంగాణ ఆరోపించింది. ఆ ఘటన తర్వాత ఇరురాష్ట్రాల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతలను చల్లార్చడానికి కేంద్రం సాగర్ కుడిభాగంలో సీఆర్పీఎఫ్ బలగాలను మోహరించింది. ప్రస్తుతం కుడి భాగంలో సీఆర్‌పీఎఫ్ బలగాలు ఎవరినీ అనుమతించడం లేదు. అక్కడ ఎలాంటి మరమ్మతులు చేయాల్సి వచ్చినా కృష్ణా బోర్డు అనుమతితోనే రాష్ట్ర ఇంజనీర్లకు అనుమతిస్తున్నాయి. జలాశయం భద్రతా చర్యల్లో భాగంగా కుడి భాగంలో సీసీ కెమెరాలతోపాటు పిడుగుల నుంచి రక్షణ కోసం లైట్నింగ్ అరెస్టర్లు, సర్జ్ ప్రొటెక్షన్ పరికరాలను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ చర్యలు చేపట్టింది. ఇందుకోసం తమ ఇంజనీర్లతోపాటు కాంట్రాక్టర్ల సిబ్బందిని అనుమతించాలని రాష్ట్రం విజ్ఞప్తి చేయడంతో బోర్డు అనుమతిచ్చింది.




## అమెరికాలోనే చదివిన వారికి లక్ష డాలర్ల ఫీజులేదు

**::: హెచ్-1బీపై ట్రంప్ సర్కార్ స్పష్టికరణ**

న్యూయార్క్: హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులందరిపై ఏకంగా ఒకేసారి లక్ష డాలర్ల ఫీజు గుదిబండ పడేసిన ట్రంప్ సర్కార్ హఠాత్తుగా ఒక వర్గం వారికి మాత్రం భారీ లబ్ధి చేకూర్చేలా నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అమెరికాలో ఉంటూ విద్యనభ్యసిస్తూ హెచ్-1బీ కోసం దరఖాస్తుచేసుకున్న విద్యార్థులు ఈ అధిక వీసా ఫీజును చెల్లించాల్సిన అవసరం లేదని ట్రంప్ ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ మేరకు సోమవారం అమెరికా సిటిజన్‌షిప్, ఇమిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) విభాగం

(మిగతా 2వ పేజీలో)

## పాక్‌కు చుక్కలు చూపించాం

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి .. త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను మోకాళ్లపై నిలబెట్టాయి**

**సైన్యంలో స్వయం సమృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం**

**గోవా తీరంలో 'ఐఎన్ఎస్ విక్రాంత్'పై దీపావళి వేడుకలు**



# మావోలు లొంగిపోవాలి: సీఎం రేవంత్

మరణించారు. మూడురోజుల కిందట నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం పొందారు. అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, ప్రమోద్ లాస్ట్ డ్రాన్ శాలరీ అతని పదవీ విరమణ సమయం వరకు కుటుంబసభ్యులకు ఇవ్వడంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం. వీటితో పాటు పోలీస్ భద్రత సంక్షేమ నిధి నుండి రూ.16 లక్షల ఎక్స్‌గ్రేషియాం, పోలీస్ సంక్షేమ నిధి నుంచి రూ.8 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం..' అని సీఎం చెప్పారు.

### దేశానికే ఆదర్శంగా మన పోలీసులు

'రాష్ట్రంలో తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు పెరగనివ్వకుండా తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. తెలంగాణను పూర్తి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం. అందుకే పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛతో పాటు విస్తృత అధికారాలు ఇచ్చాం. డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా 'ఈగల్' వింగ్‌ను ఏర్పాటు చేశాం.

### కొత్త తరహా నేరాలు సవాలుగా మారుతున్నాయి

ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి. మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులు అందరికంటే ముందంజలో ఉండటం గర్వకారణం. సాంకేతిక రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెప్పాలి. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం తెలంగాణకు దక్కిన గౌరవం. సైబర్ నేరగాళ్లను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోంది..' అంటూ రేవంత్ కితాబునిచ్చారు.

### శాంతిభద్రతలు బాగున్నచోటే అభివృద్ధి

'పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చాం. పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌లు సారథ్యం వహించడం గర్వించదగ్గ పరిణామం. కీలక విభాగాలను సమర్థవంతంగా నడిపిస్తున్న వారిని చూసి గర్విస్తున్నాం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లలో ఏడుగురు మహిళా అధికారులు డీసీపీలుగా ఉన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుళ్లను, ఎస్ఐలను రిక్రూట్ చేశాం. రాజకీయ జోక్యం లేకుండా రాష్ట్రంలో పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం. శాంతిభద్రతలు బాగున్నచోటే అభివృద్ధి సాధ్యం. ఇందులో పోలీసుల పాత్ర కీలకం.



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో శాంతి భద్రతలు అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం. సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి.

### దేశంలో ఎక్కడా లేని విధంగా నష్టపరిహారం

సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అత్యధిక నష్టపరిహారం అందిస్తున్నాం. తీవ్రవాదులు, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను.. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలకు, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలకు, డీఎస్పీ, అదనపు ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలకు, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రూ.2 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది..' అని ముఖ్యమంత్రి తెలిపారు.

### మనది ఫెయిర్, ఫర్మ్, ఫ్రెండ్లీ పోలీసింగ్: డీజీపీ

డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు విధి నిర్వహణలో బేసిక్ పోలీసింగ్ మరవకూడదని, 'ఫెయిర్, ఫర్మ్, ఫ్రెండ్లీ పోలీసింగ్' అనే ఫార్ములాతో మనం ముందుకు వెళుతున్నామని చెప్పారు. 'చట్ట ప్రకారం అందరినీ సమానంగా చూస్తూ నిష్పాక్షికంగా వ్యవహరించడం 'ఫెయిర్ పోలీసింగ్' అయితే.. పక్షపాతం లేకుండా చట్టాలను అమలు చేస్తూ, శాంతిభద్రతలను కఠినంగా కాపాడటం 'ఫర్మ్ పోలీసింగ్'. విధి నిర్వహణ సరిగా చేస్తూ ప్రజల విశ్వాసాన్ని, స్నేహాన్నీ పొందడమే 'ఫ్రెండ్లీ పోలీసింగ్'..' అని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి.. 'అమరులు వారు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని డీజీపీకి అందజేశారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# చివరిరోజు 189 నామినేషన్లు

### జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు మొత్తంగా 316 నామినేషన్లు దాఖలు



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన మంగళవారం నామినేషన్లు వెల్లువెత్తాయి. భారీ సంఖ్యలో నామినేషన్లు వేయడానికి వచ్చిన అభ్యర్థులతో బంజారాహిల్స్ రోడ్డు నంబర్%-%2లోని షేక్‌పేట మండల కార్యాలయంలోని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారి కార్యాలయం కిటకిటలాడింది. ఉదయం 8 గంటల నుంచే అభ్యర్థులు క్యూ కట్టారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవగా అభ్యర్థులు భారీగా ఉండటంతో అధికారులు వారికి టోకెన్లు జారీ చేశారు. ఇలా మొత్తం 189 నామినేషన్లకు అధికారులు టోకెన్లు అందించారు. ఈ టోకెన్ల ప్రకారం అభ్యర్థులను లోపలకు పిలిచారు. ఒక్కో అభ్యర్థి నామినేషన్ సమర్పించేందుకు 15 నిమిషాలు పట్టగా రాత్రి 12 గంటల వరకు 160 నామినేషన్ల పత్రాలను మాత్రమే రిటర్నింగ్ అధికారి తీసుకోగలిగారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన అధికారులతోపాటు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, రిటర్నింగ్ అధికారి సాయిరాం తదితరులు అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఈసీని బుధవారం వరకు గడువు కోరారు. దీంతో ఈసీ అనుమతి మేరకు టోకెన్లు ఎంత మందికి జారీ చేస్తే వారందరి నుంచి నామినేషన్ పత్రాలు తీసుకోవాలని.. బుధవారం ఈ ప్రక్రియ కొనసాగించవచ్చని ఈసీ నుంచి ఆదేశాలు జారీ కావడంతో ఆర్వో కేంద్రం అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఉప ఎన్నికకు మొత్తంగా 316 నామినేషన్లు దాఖలయ్యాయి.

### ట్రిపుల్ ఆర్ బాధితులు...

ప్రతిపాదిత రీజనల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితుల్లో 11 మంది రైతులు సైతం మంగళవారం నామినేషన్లు వేశారు. ఆర్ఆర్ఆర్ వల్ల రోడ్డున పడుతున్నామని మొరపెట్టుకున్నా ప్రభుత్వం వినిపించుకోనందున తమ బాధలు చెప్పుకోవడానికే నామినేషన్లు వేసినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. అలాగే 10 మంది ఫార్మాసిటీ భూ నిర్వాసిత రైతులు సైతం నామినేషన్లు దాఖలు చేశారు. వారితోపాటు సుమారు 200 మంది భూ నిర్వాసితులు నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకొని తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేసి టీజీఐఐసీ పేరిట మార్చిన పట్టా భూములను తిరిగి రైతుల పేరిట నమోదు చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆ హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకే నామినేషన్లు వేశామని అభ్యర్థులు తెలిపారు. మరోవైపు రిటైరైనా ప్రభుత్వం నుంచి ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదంటూ పలువురు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ 50 మంది మాల మహానాడు నేతలు సైతం నామినేషన్లు వేశారు. దీంతో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన వారి సంఖ్య భారీగా నమోదైంది.

# పాక్‌కు చుక్కలు చూపించాం

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి .. త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను మోకాళ్లపై నిలబెట్టాయి
### సైన్యంలో స్వయం సమృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం
### గోవా తీరంలో 'ఐఎన్ఎస్ విక్రాంత్'పై దీపావళి వేడుకలు



పనాజీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత త్రివిధ దళాలు అద్భుతమైన సమన్వయంతో పనిచేసి, అతి తక్కువ సమయంలోనే పాకిస్తాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాయని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. మన సైన్యం పాకిస్తాన్‌ను భయకంపితులను చేసిందన్నారు. వాయుసేన నైపుణ్యాలు, నావికాదళం ధైర్య సాహసాలు పొరుగుదేశానికి చుక్కలు చూపించాయని తెలిపారు. ప్రధాని మోదీ గోవా తీరంలో స్వదేశీ యుద్ధ విమాన వాహకనౌక 'ఐఎన్ఎస్ విక్రాంత్'పై నావికాదళంతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన ఆదివారం సాయంత్రం ఇక్కడికి చేరుకున్నారు. రాత్రంతా ఐఎన్ఎస్ విక్రాంత్‌లోనే ఉన్నారు. సోమవారం ఉదయం యోగా చేశారు. నావికా దళం జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించారు. నేవీ అధికారులు, సిబ్బంది దేశభక్తి గీతాలు ఆలపించారు. ఆపరేషన్ సిందూర్‌లో సైనిక దళాల విజయానికి గుర్తుగా ప్రత్యేకంగా రాసిన పాటను సైతం వారు ఆలపించారు. నేవీ సిబ్బందికి ప్రధాని మోదీ మిఠాయిలు తినిపించారు. విందు భోజనం చేశారు. పగటిపూట, రాత్రిపూట ఐఎంఐ%-%27 యుద్ధ విమానాల టేకాఫ్, ల్యాండింగ్‌ను స్వయంగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశీయంగా నిర్మించుకున్న ఐఎన్ఎస్ విక్రాంత్ నౌక ఆత్మనిర్భర్ భారత్‌కు శక్తివంతమైన ప్రతీక అని అభివర్ణించారు. ఈ నౌకను మన నావికాదళానికి అప్పగించడం ద్వారా వలసవాద పాలన నాటి ఆనవాళ్లను వదిలించుకున్నామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఐఎన్ఎస్ విక్రాంత్ పాకిస్తాన్‌కు నిద్రలేని రాత్రుళ్లు మిగిల్చిందని అన్నారు. శత్రువును కాళ్లబేరానికి తీసుకొచ్చిందని కొనియాడారు. ఇది కేవలం యుద్ధనౌక కాదని.. 21వ శతాబ్దంలో మన కఠోర శ్రమ, నైపుణ్యం, అంకితభావానికి ఉదాహరణ అని స్పష్టం చేశారు. సైన్యంలో స్వయం సమృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. సైనిక దళాలు మరింత బలోపేతం కావాలన్నారు. బ్రహ్మోస్, ఆకాశ్ వంటి క్షిపణులు ఆపరేషన్ సిందూర్‌లో తమ శక్తిసామర్థ్యాలను నిరూపించుకున్నాయని, ప్రపంచ్‌వ్యాప్తంగా పలు దేశాలు వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని చెప్పారు. సైన్యానికి అవసరమైన వేలాది పరికరాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నామని, దిగుమతులు నిలిపివేశామని అన్నారు. గత 11 ఏళ్లలో మన రక్షణ ఉత్పత్తులు మూడు రెట్లకుపైగా పెరిగాయని, గత ఏడాది రూ.1.5 లక్షల కోట్లకు చేరాయని హర్షం వ్యక్తంచేశారు. 2014 నుంచి 40కి పైగా దేశీయ యుద్ధ విమానాలు, జలాంతర్గాములను నావికాదళానికి అప్పగించామని తెలియజేశారు. త్రివిధ దళాలకు అవసరమైన ఆయుధాలు, పరికరాలు ఎగుమతి చేసే సామర్థ్యాన్ని సాధించామని వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల ఎగుమతిలో అగ్రస్థానానికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ స్పష్టం చేశారు.

### కోస్ట్ గార్డుపై ప్రశంసలు

తీర రక్షక దళం(కోస్ట్ గార్డు) సేవలను ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నేవీతో కలిసి పని చేస్తూ రాత్రింబవళ్లు తీర ప్రాంతాలను చక్కగా కాపాడుతోందని తెలిపారు. నావికా దళం కొత్త జెండాకు ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిగా నిలిచారని వివరించారు. ఈ సందర్భంగా గోవా తీరంలో ఐఎన్ఎస్ విక్రాంత్‌తోపాటు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ మోర్ముగోవా, ఐఎన్ఎస్ చెన్నై, ఐఎన్ఎస్ ఇంఫాల్, ఐఎన్ఎస్ కోల్‌కతా, ఐఎన్ఎస్ తుశీల్, ఐఎన్ఎస్ తబర్, ఐఎన్ఎస్ తేజ్, ఐఎన్ఎస్ బేత్వా, ఐఎన్ఎస్ దీపక్, ఐఎన్ఎస్ అదిత్య వంటి విమాన వాహన నౌకలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. అలాగే పలు యుద్ధ విమానాల విన్యాసాలు ఎంతగానో అలరించాయి. నావికా దళం సిబ్బందితో కలిసి నిర్వహించుకున్న ఈ దీపావళి తనకు ఎంతో ప్రత్యేకం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన 2014 నుంచి ప్రతిఏటా దీపావళిని సైనికులతో కలిసి నిర్వహించుకుంటున్న సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ నిర్ణయించింది

రాజీనామా చేసిన తరువాత ఫాంహౌస్ నుంచి బయటకు రాని వారికి ఓటు వేస్తామా'అని అన్నారు. జూబ్లీహిల్స్ అంటే అక్కడ అన్నీ అద్దాల మేడలని ప్రజలకు ఒక దురభిప్రాయం ఉందని, ఇక్కడ వీధుల్లో చూస్తే మురుగు నీరు, చెత్త, వెలగని వీధి లైట్లు, పార్కుల కబ్జాలు కనిపిస్తాయని పేర్కొన్నారు.

### గుడి భూములు ఎంఐఎంకు: బండి సంజయ్

జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి ఆలయానికి చెందిన 11 ఎకరాలను ఎంఐఎం పార్టీ వారికి రాసివ్వడానికి ముందస్తు అగ్రిమెంట్ జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. సల్కం చెరువులో ఎంఐఎం కాలేజీ కడితే వారితో కాంగ్రెస్ నేతలు భాగస్వామ్యం పెట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో సైకిల్‌కి కూడా గతి లేని నాయకులు ఇప్పుడు కేజీల కొద్దీ బంగారు ఆభరణాలు వేసుకుని, పెద ్దపెద్ద కార్లలో తిరుగుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై మేం మాట్లాడం, మూసీపై మీరు మాట్లాడకండి అంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఒప్పందం నడుస్తోందని ఆరో పించారు. ఎంఐఎంలో ఇద్దరు జోకర్లు ఉన్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి చెరో 200 కోట్లు తెచ్చుకుని, పతంగి పార్టీని యూసఫ్‌గూడ చౌరస్తాలో వేలం వేస్తున్నార న్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేయడానికి కాంగ్రెస్‌కు అభ్యర్థి దొరకలేదని, అందుకే మజ్లిస్ నుంచి ఒక వ్యక్తిని అద్దెకు తెచ్చుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు కావాలంటే బీజేపీ అధికా రంలోకి రావాలని, దానికి జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు పాల్గొన్నారు.

# పాత నేరస్తుడు రియాజ్ కాల్చివేత

ప్రయత్నం చేశాడు. వద్దంటూ వారించినా వినలేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అక్కడే ఉన్న ఏఆర్ ఎస్సై కాల్పులు జరపగా, షేక్ రియాజ్ అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. జడ్జి సమక్షంలో పంచనామా నిర్వహించి రాత్రి 7 గంటల ప్రాంతంలో పోస్టుమార్టం పూర్తిచేసి రియాజ్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో జిల్లా కేంద్రంలో రియాజ్ అంత్యక్రియలు నిర్వహించారు. ఆస్పత్రిలో కాల్చివేత ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్టు సీపీ సాయిచైతన్య తెలిపారు.

### కత్తితో పొడిచి తప్పించుకొని..

ఈనెల 18న పాత నేరస్తుడు షేక్‌రియాజ్ ఇంటికి వచ్చాడని సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్, ఎస్సై విఠల్, ఇతర సిబ్బందికి సమాచారం వచ్చింది. బాబాన్ సాహెబ్ పహాడ్‌లోని నిజాంసాగర్ కెనాల్ వద్ద రియాజ్ కనిపించడంతో కానిస్టేబుల్ ప్రమోద్ వెంబండించి పట్టుకున్నారు. అనంతరం బైక్‌పై తీసుకెళుండగా, రియాజ్, కానిస్టేబుల్ ప్రమోద్ ఛాతీలో కత్తితో బలంగా పొడిచి పరారయ్యాడు. చికిత్స పొందుతూ ప్రమోద్ చనిపోయాడు. అనంతరం పోలీస్ కమిషనర్ సాయిచైతన్య 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రియాజ్ కోసం గాలింపు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సారంగాపూర్ శివారులో పాతబడిన ఓ లారీ క్యాబిన్‌లో రియాజ్ ఉన్నట్టు స్థానికులు చెప్పగా, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. రియాజ్ పారిపోతుండగా, ఆసిఫ్ అనే యువకుడు రియాజ్‌ను అడ్డుకున్నాడు. ఈ క్రమంలో ఆసిఫ్ రెండు చేతులకు గాయాలయ్యాయి. అప్పటికే పోలీసులు చుట్టుముట్టి రియాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జరిగిన పరిణామాల్లో రియాజ్ పోలీసు కాల్పుల్లో మరణించాడు.గాయపడిన ఆసిఫ్ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రి చికిత్స పొందుతున్నాడు.

# పాక్‌కు చుక్కలు చూపించాం

ప్రాణం పోయింది..'అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. 'ఆస్పత్రులలో కేసీఆర్ కిట్లు ఇవ్వకపోవడం వల్ల 20 శాతం ప్రసవాల కోసం ప్రైవేటు ఆస్పత్రులకు తరలి వెళుతున్నారు. రూ.1,400 కోట్ల మేర ఆరోగ్యశ్రీ బకాయిలు ఉండగా.. వాటిని చెల్లించకపోతే సేవలు నిలిపివేస్తామని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు హెచ్చరిస్తున్నాయంటే పరిస్థితి ఏ విధంగా మారిందో అర్థమవుతోంది. బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ బీజేపీతో కలవదు. మాది లౌకిక పార్టీ. కానీ కాంగ్రెస్, బీజేపీలు కలిసి పని చేస్తున్నాయనడానికి ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి. నగరంలో పేదల ఇళ్లు కూల్చడం ఆగాలన్నా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలి. రేవంత్‌రెడ్డి నయా నరకాసురుడు. ప్రజలను కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వం వారికి కునుకు లేకుండా చేస్తోంది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటేస్తే బస్తీ దవాఖానాల్లో మందులు లేకున్నా, డాక్టర్లు లేకున్నా, వైద్య పరీక్షలు లేకున్నా నాకే ఓటేశారని రేవంత్‌రెడ్డి అనుకుంటాడు. అందుకే ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటెయ్యాలి. హైదర్షాకోట్ అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు తమకు అండగా ఉండాలని కోరారు. మీ కష్టాల్లో అండగా ఉన్నది బీఆర్ఎస్ పార్టీయే..'అని హరీశ్‌రావు చెప్పారు. పలువురు పార్టీ నేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# అమెరికాలోనే చదివిన వారికి లక్ష డాలర్ల ఫీజులేదు

ఒక నోటిఫికేషన్ జారీచేసింది. ఇప్పటికే అమెరికాలోని పలు రంగాల సంస్థల్లో పనులు చేస్తున్న విదేశీయులు చేసే దరఖాస్తులకు సైతం లక్ష డాలర్ల మినహాయింపు వర్తిస్తుందని యూఎస్‌సీఐఎస్ ఆ ప్రకటనలో పేర్కొంది. దీంతో ఇప్పటికే అమెరికాలో చదువుకుంటున్న, అక్కడి సంస్థల్లో పనిచేస్తున్న భారతీయులకు భారీ లబ్ధిచేకూరనుంది. విదేశాల్లోని వ్యక్తులు చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులకు మాత్రం లక్ష డాలర్ల ఫీజు ఉంటుందని ప్రభుత్వం స్పష్టంచేసింది. అమెరికాలో విద్యనభ్యసిస్తూ ఎఫ్-1వీసా ఉండి దానికి హెచ్-1బీ వీసాగా మార్చుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వాళ్లు ఈ లక్ష డాలర్ల ఫీజు చెల్లించాల్సిన పనిలేదు. సెప్టెంబర్ 21వ తేదీ మొదలవగానే అర్ధరాత్రి 12.01 నిమిషాల తర్వాత వచ్చే ప్రతి విదేశీ హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులు తప్పకుండా లక్ష డాలర్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుందని గతంలోనే ట్రంప్ ప్రభుత్వం స్పష్టంచేయడం తెల్సిందే. ఈ నేపథ్యంలో ఏఏ వర్గాల వారికి ఈ అధిక ఫీజు మినహాయింపు ఉంటుందనే దానిపై సోమవారం యూఎస్‌సీఐఎస్ ఈ ప్రకటనలో స్పష్టతనిచ్చింది..

### హాయిగా వెళ్లిరావొచ్చు

ఇప్పటికే హెచ్-1బీ వీసా ఉన్న విదేశీయులు అత్యవసర పనుల నిమిత్తం స్వదేశం లేదా విదేశాలకు వెళితే మళ్లీ తిరిగొచ్చేటప్పుడు వీసా నిబంధనలు ప్రతిబంధకంగా మారుతాయన్న భయంతో చాలా మంది ఎక్కడికి వెళ్లకుండా అమెరికా గడ్డ మీదనే ఉండిపోతున్నారు. ఇలాంటి భయాలు అక్కర్లేదని హాయిగా అమెరికా నుంచి విదేశాలకు వెళ్లిరావొచ్చని ప్రభుత్వం స్పష్టంచేసింది. "హెచ్%-%1బీ వీసా పొడిగింపు, హెచ్%-%1బీ వీసాగా మార్పు, నివాస స్థితి పొడిగింపు వంటి దరఖాస్తులు ఇంకా పరిశీలనలో ఉన్నందున ఈలోపు అంతర్జాతీయ విమానప్రయాణం చేస్తే తమ వీసా స్టేటస్‌కు ముప్పు వస్తుందనే భయం ఎవరికీ అక్కర్లేదు"అని గ్రీన్ అండ్ స్పైగల్ న్యాయసేవల సంస్థ ఉన్నతాధికారి డ్యాన్ బెర్జర్ చెప్పారు.

### చిన్న మెలిక పెట్టిన ప్రభుత్వం

అయితే, ఇప్పటికే అమెరికాలో ఉంటూ చదువుకుంటున్న లేదా ఏదైనా ఉద్యోగం చేస్తున్న విదేశీయులు చేసే 'హెచ్%-%1బీ వీసాగా మార్పు','నివాస స్థితి పొడిగింపు','స్టేటస్ మార్పు'వంటి అభ్యర్థనలకు వాళ్లు అనర్హులు అని తేలితే వాళ్ల నుంచి కూడా లక్ష డాలర్ల ఫీజు వసూలుచేస్తామని యూఎస్‌సీఐఎస్ వ్యాఖ్యానించింది. ఈ లెక్కన ఏ దరఖాస్తునైనా ఉద్దేశపూర్వకంగా అనర్హమైనదిగా ప్రకటించి లక్ష డాలర్ల రుసుం కట్టాల్సిందేనని ఇమిగ్రేషన్ విభాగం ప్రకటిస్తే సమస్య మళ్లీ మొదటికొచ్చే ప్రమాదముందని కొందరు అభిప్రాయపడుతున్నారు. కొత్తగా విదేశాల నుంచి చేసే దరఖాస్తులకే లక్ష డాలర్ల ఫీజు ఉంటుంది. ఇప్పటికే హెచ్%-%1బీ వీసా ఉండి, దాని రెన్యూవల్ దరఖాస్తు ఆమోదం/పెండింగ్ స్థితిలో ఉండగా స్వదేశం వెళ్లిపోయిన విదేశీయులు మళ్లీ అమెరికాలోకి విమానంలో వచ్చినా వాళ్లకు సైతం ఫీజు మినహాయింపు ఉంటుంది. ఈ నిబంధనల ప్రకారం చూస్తే.. అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీయులు మొదట అమెరికాలోనే చదువుకోవాలనేదే ట్రంప్ ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టమవుతోంది.

# సంపాదకీయం

## సాహిత్య సంస్కృతిని బలపరిచేందుకు ఛాయ లిటరేచర్ ఫెస్టివల్

వేర్వేరు పాయల గుండా పయనిస్తున్న తెలుగు సాహితీ సమాజాన్ని ఒక గొడుగు కిందకు చేర్చే ప్రయత్నంగా, తెలుగులో మొట్టమొదటి లిటరేచర్ ఫెస్టివల్‌ను 'ఛాయ' సంస్థ నిర్వహించ తలపెట్టింది. రచయితలు.. వేర్వేరు పాయల గుండా పయనిస్తున్న తెలుగు సాహితీ సమాజాన్ని ఒక గొడుగు కిందకు చేర్చే ప్రయత్నంగా, తెలుగులో మొట్టమొదటి లిటరేచర్ ఫెస్టివల్‌ను 'ఛాయ' సంస్థ నిర్వహించ తలపెట్టింది. రచయితలు, పాఠకులు, అనువాదకులు, విమర్శకులు, ప్రచురణకర్తల మధ్య అర్థవంతమైన సంభాషణల కోసం జరుగుతున్న ఈ సాహిత్యోత్సవం అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ లిటరేచర్ ఫెస్టివల్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న కె. శ్రీనివాస్ తో జరిపిన సంభాషణ ఇది. తెలుగు సాహిత్యరంగం అనేక పాయలలో, తలాలలో విస్తరించి ఉంది కానీ, తరచుగా వాటి మధ్య సంభాషణ జరగడం లేదు. జనరేషన్ల మధ్య కూడా చాలా ఎడం ఏర్పడింది. దక్షిణాది భాషా సాహిత్య సమాజాలతో పరిచయం కానీ, ఆదాన ప్రదానాలు కానీ అతితక్కువ ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర భాషా సాహిత్యాలతో కూడా పరాయితనం కనిపిస్తోంది. ఈ దూరాలను తగ్గించే ప్రయత్నమే ఈ సాహిత్యోత్సవం ముఖ్యోద్దేశం.

రచయితల మధ్యనే కాదు, ప్రచురణకర్తల మధ్య సమన్వయం ఏర్పడాలి. పుస్తకాల ప్రచురణ, అమ్మకాలు, పంపిణీ వంటి ఉమ్మడి అంశాలకు ఒక సమష్టి కార్యాచరణ అవసరం. ప్రభుత్వం నుంచి సానుకూల విధాన నిర్ణయాలను, ప్రోత్సాహకాలను రాబట్టవలసి ఉంది. సాహిత్యాభిమానులైన వ్యక్తిగత, సంస్థాగత దాతలను భాగస్వాములను చేయవలసి ఉంది. ఈ మధ్య బెంగళూరులో జరిగిన బుక్ బ్రహ్మ సాహిత్యోత్సవంలో దక్షిణ భారత ప్రచురణకర్తల ఫోరమ్ ఏర్పాటు మీద ప్రతిపాదనలు వచ్చాయి. తమిళ, కన్నడ, మలయాళ సమాజాల్లో సాహిత్యం, పఠనం సాంస్కృతిక విశేషాలుగా, ప్రజా అభిరుచులుగా బలంగా నాటుకుని ఉన్నాయి. తెలుగు సమాజాల్లో ఆ విలువ లోపించింది. బలమైన కళా సాంస్కృతిక వాతావరణం లేకపోవడం, సమాజం బౌద్ధిక స్థాయిని, చైతన్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఆ లోటును కొంతైనా భర్తీ చేయగలిగే ప్రభావం వేయాలని ఈ ఫెస్టివల్ ఆశిస్తున్నది. కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ జరుగుతోంది. కానీ, అందులో ప్రాంతీయ, స్థానిక సాహిత్యానికి అతితక్కువ ప్రాతినిధ్యమే దక్కుతోంది. ఆంగ్ల, శిష్ట పాఠకసమాజాన్ని దృష్టిలో పెట్టుకుని దాని రూపకల్పన జరుగుతోందనే అభిప్రాయం ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఆమధ్య ఒక సాహిత్యోత్సవం జరిగింది. ఒక మంచి, ప్రశంసనీయమైన ప్రయత్నం. అయితే, ప్రధానంగా అది సెమినార్ నమూనాలో జరిగింది. సాహిత్యశ్రేణుల మధ్య సంభాషణకు పరిమితమైన ఆస్కారమే ఉండింది. ఉత్సవ వాతావరణంలో సాహిత్య సమావేశాల నిర్వహణ ఒకనాడు తెలుగు ప్రాంతాలలో జరిగేది. 1953లో అలంపూర్‌లో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్ ఏడో వార్షికోత్సవాలు, అన్ని తెలుగు ప్రాంతాల రచయితల ప్రాతినిధ్యంతో ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆ సభలకు అతిథిగా రావడం ఒక విశేషమైతే, హైదరాబాద్ నుంచి ఒక ప్రత్యేక రైలు ఆ సమావేశాల కోసం నడిపారు. సాహిత్య అకాడమీ, యువభారతి వంటి సంస్థల వార్షిక కార్యక్రమాలు ఎంతో సందడిగా జరిగేవి. ఆ ఉత్సవాలకు కొన్ని పరిమితులు, పట్టింపులు ఉండి ఉండవచ్చును కానీ, సాహిత్యాభిమానులందరూ వాటికి హాజరయ్యేవారు. ఆ కాలంలో పాలక రాజకీయాలలో ఉండేవారికి సైతం సాహిత్యాసక్తులు ఉండేవి. ప్రాబల్య వర్గాలలో ఇప్పుడు ఆ స్పర్శ కూడా కనిపించడం లేదు. ఈ పరిస్థితి ప్రభుత్వ సాంస్కృతిక, సాహిత్య విధానాల మీద ప్రతికూల ప్రభావాలు వేస్తోంది. సృజనాత్మకత, భావుకత, పుస్తకపఠనం వంటివి ప్రధానాంశాలే కావన్న ధోరణి ప్రబలిపోయింది. ఇతర దక్షిణ రాష్ట్రాలలో ఉన్న వాతావరణం మన దగ్గర లేదంటే, అందుకు ఈ చారిత్రక, సామాజికార్థిక కారణాలన్నీ ఉన్నాయి.

తెలుగు, దక్కనీ సాహిత్యాలు ప్రధానంగా, తక్కిన దక్షిణాది భాషసాహిత్యరంగాలను కూడా కలుపుకుంటూ ఛాయా లిటరేచర్ ఫెస్టివల్ (సిఎల్ఎఫ్) జరుగుతున్నది. సాహిత్యాన్ని సమీక్షించుకోవడం, పరిచయం చేసుకోవడం మాత్రమే కాక, సాహిత్య, అనుబంధ రంగాల బృందాల మధ్య కలివిడికి, సంప్రదింపులకు ఈ ఉత్సవం ఆస్కారం కల్పిస్తుంది. ప్రముఖ రచయితలతో నేరుగా ముఖాముఖీకి వేదిక కల్పిస్తోంది. వివిధ భాషాసాహిత్యాల ప్రచురణకర్తల మధ్య సంభాషణ పెరిగి, తెలుగు సాహిత్యం పొరుగుభాషలలోకి వెళ్లే ఆస్కారం కలుగుతుంది.

-ఎడిటర్




అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రొస్టేట్ కేన్సర్ చికిత్సలో భాగంగా రేడియేషన్ థెరపీ చికిత్సను పూర్తి చేశారని ఆయన ప్రతినిధి తెలిపారు. బై డెన్ ఫిలడెల్ఫియాలోని పెన్ మెడిసిన్ రేడియేషన్ ఆంకాలజీలో చికిత్స పొందుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రొస్టేట్ క్యాన్సర్ చికిత్సలో భాగంగా రేడియేషన్ థెరపీ చికిత్సను పూర్తి చేశారని ఆయన ప్రతినిధి తెలిపారు. బైడెన్ ఫిలడెల్ఫియాలోని పెన్ మెడిసిన్ రేడియేషన్ ఆంకాలజీలో చికిత్స పొందుతున్నారు. డెమొక్రాట్ పార్టీకి చెందిన బైడెన్ 82 ఏళ్ల వయసులో ఈ ఏడాది జనవరిలో తన పదవీ కాలాన్ని పూర్తి చేశారు .ఈ ఏడాది మే నెలలో బైడెన్‌కు ప్రొస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆ క్యాన్సర్ ఎముకలకు కూడా వ్యాపించిందని అతడి ప్రతినిధులు తెలిపారు. బైడెన్ మూత్ర సంబంధిత లక్షణాలను పరీక్షించి అతడి క్యాన్సర్‌ను నిర్ధారణ చేశారు. సాధారణంగా ప్రొస్టేట్ క్యాన్సర్‌ను గ్లీసన్ స్కోర్ ఉపయోగించి ఏ స్థాయిలో ఉందో అంచనా వేస్తారు.గ్లీసన్ స్కోర్ 6 నుంచి 10 వరకు లెక్కించి క్యాన్సర్ ఏ స్థాయిలో ఉందో అంచనా వేస్తారు. కాగా, బైడెన్ గ్లీసన్ స్కోరు 9 అని అతడి ప్రతినిధులు వెల్లడించారు . కాగా, గత నెలలో నుదిటి నుంచి చర్మ క్యాన్సర్ కణాలను తొలగించడానికి బైడెన్ శస్త్రచికిత్స చేయించుకున్నారు.




అఫ్ఘానిస్థాన్‌తో వైరం.. పాక్‌లో పరిస్థితులు దారుణం

కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. కిలో టమాటో ధర రూ. 700 చేరింది. దీంతో ఈ కూరగాయాలను కొనుగోలు చేయలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇస్లామాబాద్, అక్టోబర్ 21: ప్రపంచంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందనే ఆరోపణలను ఎదుర్కొంటున్న దేశం పాకిస్థాన్. అలాంటి పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. ఇరుగు పొరుగు దేశాలు భారత్, అఫ్ఘానిస్థాన్‌తో పాక్ నిత్యం ఘర్షణలకు దిగుతుంది. అలాంటి పాకిస్థాన్‌లో ప్రస్తుతం కూరగాయాల ధరలు ఆకాశాన్నంటాయి. ఆ క్రమంలో కిలో టమాటో ధర మంగళవారం రూ. 700కు చేరింది. కొన్ని వారాల కిందటి వరకు కిలో టమాటో ధర రూ.100గా ఉండేది. కానీ మంగళవారం ఆ ధర కాస్తా కొండెక్కి కూర్చొంది. కిలో టమాటో ధర భారీగా పెరగడంతో.. వీటిని కొనుగోలు చేసేందుకు పాకిస్థానీయులు జంకుతున్నారు. అయితే దేశంలోని దాదాపుగా అన్ని ప్రధాన నగరాల్లోని ధర ఇదే విధంగానే ఉంది. దీంతో టమాటోను కొనుగోలు చేయలేక.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక టమాటో ధర ఈ స్థాయికి చేరడానికి స్థానిక అంశాలతోపాటు పొరుగునున్న అఫ్ఘానిస్థాన్‌తో ఏర్పడిన వాణిజ్య విభేదాలే కారణమని ఒక చర్చ అయితే కొనసాగుతోంది. మరోవైపు భారీ వర్షాలు, వరదలు, అఫ్ఘానిస్థాన్‌తో దెబ్బతిన్న వాణిజ్యం, దిగుమతులతో కొరత కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పాకిస్థాన్‌కు చెందిన మీడియా విశ్లేషించింది. అదీకాక సరిహద్దు కారణంగా అఫ్ఘానిస్థాన్‌తో ఏర్పడిన వివాదం కూడా అందులో ఒక్కటని స్పష్టం చేసింది. టమాటోతోపాటు ఇతర కూరగాయల ధరలు సైతం ఆకాశాన్నంటాయని వివరించింది. అఫ్ఘానిస్థాన్‌తో వాణిజ్య మార్గాలను మూసివేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందంటూ క్వెట్టా, పెషావర్‌లోని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.




చైనాపై టారిఫ్‌ల విషయంలో కాస్త వెనక్కి తగ్గిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మాత్రం అదే దూకుడు కొనసాగిస్తున్నారు. రష్యా చమురును కొనుగోలు చేయడం ఆపకపోతే భారత్ సుంకాలు చెల్లిస్తూనే ఉండాలని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. చైనాపై టారిఫ్‌ల విషయంలో కాస్త వెనక్కి తగ్గిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మాత్రం అదే దూకుడు కొనసాగిస్తున్నారు. రష్యా చమురును కొనుగోలు చేయడం ఆపకపోతే భారత్ సుంకాలు చెల్లిస్తూనే ఉండాలని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. తన అధికారిక విమానం ఎయిర్ ఫోర్స్ వన్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌పై సుంకాల గురించి ట్రంప్‌ను జర్నలిస్ట్‌లు ప్రశ్నించారు .భారత్ త్వరలోనే రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని మరోసారి ట్రంప్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తిరస్కరించడంపై ట్రంప్‌ను జర్నలిస్ట్‌లు ప్రశ్నించారు. దానికి ఆయన స్పందిస్తూ.. 'ఒకవేళ వారు అలాగే చెప్పాలనుకుంటే (మోదీ-ట్రంప్ ఫోన్‌కాల్ గురించి).. వారు భారీ స్థాయిలో సుంకాలు చెల్లిస్తూనే ఉండాలి. కానీ, భారత్ అలా చేయబోదని అనుకుంటున్నా' అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు.గత వారం ట్రంప్ వైట్‌హౌస్‌లో మాట్లాడుతూ.. రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేస్తామని భారత్ ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చినట్టు తెలిపారు .. ఈ మేరకు తామిద్దరం ఫోన్‌కాల్‌లో మాట్లాడుకున్నామని చెప్పారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను భారత్ ఖండించింది. ట్రంప్, మోదీ ఫోన్‌లో మాట్లాడుకోలేదని స్పష్టత ఇచ్చింది. దేశీయంగా వినియోగదారుల ప్రయోజనం మేరకే రష్యా చమురు కొనుగోలు నిర్ణయం తీసుకుంటామని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది.

## డీల్ ఆర్ నో డీల్.. చైనా ఒప్పుకోకపోతే 155 శాతం సుంకాలు.. ట్రంప్ బెదిరింపు..



చాలా దేశాలు అమెరికాకు సద్వినియోగం చేసుకుంటున్నాయని, చైనా మాత్రం అమెరికాను సద్వినియోగం చేసుకోలేకపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడ్డారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ రెండువారాల్లో సమావేశం కాబోతున్నారు.చాలా దేశాలు అమెరికాకు సద్వినియోగం చేసుకుంటున్నాయని, చైనా మాత్రం అమెరికాను సద్వినియోగం చేసుకోలేకపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడ్డారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ రెండువారాల్లో సమావేశం కాబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా చైనాపై వ్యంగ్యాస్త్రాలు సంధించిన అమెరికా అధ్యక్షుడు మరోసారి బెదిరింపులకు దిగారు.అమెరికాతో ఒప్పందం కుదుర్చకోకపోతే చైనా 155 శాతం సుంకాలు చెల్లించాల్సి ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. ఆ పెరిగిన సుంకాలను చైనా నవంబర్ ఒకటో తేదీ నుంచి చెల్లించాల్సి ఉంటుందన్నారు. చైనాకు అమెరికాపై అపార గౌరవం ఉందని, అందుకే భారీ సుంకాలు చెల్లిస్తోందని వ్యంగ్యంగా అన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో రెండు వారాల్లో దక్షిణ కొరియాలో ట్రంప్ సమావేశం కాబోతున్నారు.కాగా, సోమవారం మాట్లాడిన ట్రంప్.. చైనాపై విధించిన సుంకాలు శాశ్వతం కాదన్నారు. చైనా చర్యల వలనే వారిపై అధిక సుంకాలను విధించాల్సి వచ్చిందన్నారు. ఆ సుంకాలు స్థిరంగా అలాగే కొనసాగుతాయని చెప్పడం లేదన్నారు. తాను సుంకాలు విధించేలా చైనా వ్యవహరించిందని చెప్పుకొచ్చారు. అయితే 24 గంటలు గడిచే లోపే ట్రంప్ తన మాట మార్చారు.

## హాంకాంగ్ రన్‌వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లిన విమానం..




ఇవాళ(సోమవారం) తెల్లవారుజామున దుబాయ్ నుంచి హాంకాంగ్ చేరుకొన్న ఎమిరేట్స్ విమానం నార్త్ రన్‌వేపై దిగింది. ఈ నేపథ్యంలో విమానం అదుపుతప్పి.. ఆగకుండా ముందుకు దూసుకెళ్లి ఓ వాహనాన్ని ఢీట్టింది. ప్రస్తుత కాలంలో ఎక్కడో ఓ చోట విమాన ప్రమాదాలు తరచూ జరుగుతునే ఉన్నాయి. ఈ ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఓ విమాన ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన ఘటన హాంకాంగ్ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. హాంకాంగ్ విమానాశ్రయంలో ఓ భారీ కార్గో విమానం రన్‌వేపై అదుపు తప్పి సముద్రంలో పడింది. దీంతో రన్‌వేపై గ్రౌండ్ వెహికల్‌లో ఉన్న ఇద్దరు సిబ్బంది మరణించారు. ఇవాళ(సోమవారం) తెల్లవారుజామున దుబాయ్ నుంచి హాంకాంగ్ చేరుకొన్న ఎమిరేట్స్ విమానం నార్త్ రన్‌వేపై దిగింది. ఈ నేపథ్యంలో విమానం అదుపుతప్పి.. ఆగకుండా ముందుకు దూసుకెళ్లి ఓ వాహనాన్ని ఢీట్టింది. అనంతరం సముద్రంలో పడింది. విమానం దూసుకెళ్తున్న సమయంలో రన్‌వేపై ఉన్న ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టింది. దీంతో వారు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరిని సిబ్బంది రక్షించారు. దీంతో ప్రమాదం జరిగిన రన్‌వేను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ఈ విమానాన్ని టర్కీకి చెందిన ఏసీటీ ఎయిర్ లైన్స్ సంస్థ ఎమిరేట్స్ నుంచి లీజుకు తీసుకొని నడుపుతుంది.

# కబ్జాల నుంచి పరికి చెరువు రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

### -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విజ్ఞప్తి





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
జగద్గిరిగుట్ట పరిధిలోని భూదేవి హిల్స్‌లో గల పరికి చెరువును కబ్జాల నుంచి రక్షించాలని సంబంధిత అధికారులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం భూదేవి హిల్స్‌ను సందర్శించిన ఆయన చెరువును కబ్జా చేసే వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, హైడ్రా కమిషనర్ ని కోరారు. చెరువు చుట్టూ కంచె వేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, లక్ష్మ రెడ్డి, గోరె భాయ్, నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ చంద్రయ్య, బేకు శ్రీనివాస్, పండరి, శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్, సంతోష్, ఎండి లాయక్, పెరిక శివ, భరత్ గౌడ్, వేణు గౌడ్, పిల్లి ఆంజనేయులు, మహిళా నాయకులు కౌసల్య, అనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### -పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా పనిచేయాలి
### -విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని
### -గ్రామ పాలన అధికారులు సాదా బైనామా ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలి.
### -జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**కౌడిపల్లి, ప్రజాజ్వాల:**
మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని , విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు ఆదేశించారు. కౌడిపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ నగేష్ తహసీల్దార్ కార్యాలయంలో సమావేశ నిర్వహించి గ్రామ పాలన అధికారుల పనితీరు, ముఖ్యంగా గ్రామ పాలనాధికారులు సాదా బాయ్ నామ ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలని, తహశీల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు,అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యాలయ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై పరిష్కారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని , విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మైపాల్ రెడ్డి తహసీల్దార్ కృష్ణ,, డిప్యూటీ తాసిల్దార్ జహీర్ ,ఆర్ఐ శ్రీహరి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్1 ఫలితాలలో డీఎస్పీ పోస్ట్‌కు ఎంపికైన ప్రభాత్ రెడ్డి....



**కొల్చారం, ప్రజాజ్వాల:**
ఇటీవల విడుదలైన గ్రూప్1 ఫలితాలలో డిఎస్పి పోస్టు కు మెదక్ జిల్లాలోని కొల్చారం తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ప్రభాత్ రెడ్డి ఎంపికయ్యారు. ఆయనను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, తహసిల్దార్ శ్రీనివాస చారి లు మంగళవారం కొల్చారం తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.. పెద్ద శంకరంపేట మండలం మూసాపేట గ్రామానికి చెందిన శశిరేందర్ రెడ్డి పావని దంపతుల కుమారుడు ఈ. ప్రభాత్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో డి.ఎస్.పి ఉద్యోగం సాధించాడు.

గత తొమ్మిది నెలల క్రితం విడుదలైన గ్రూప్ 4 ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్గా ఎంపికై 9 నెలలుగా కొల్చారం తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. కాగా ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో డిఎస్పీ ఉద్యోగం సాధించడంతో మంగళవారం ఆర్డీవో మైపాల్ ఆధ్వర్యంలో కొల్చారం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రభాకర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# "పాంచారామాల"భక్తి యాత్ర ఏర్పాటు

### -తొర్రూర్ నుంచి ప్రత్యేక బస్సు సర్వీసు







**తొర్రూర్, ప్రజాజ్వాల:**
కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం "పాంచారామాల" భక్తి యాత్ర టూర్ ఏర్పాటు చేయబడిందని తొర్రూర్ డిపో మేనేజర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టూర్ ప్రతి ఆదివారం రాత్రి 08:00 గంటలకు తొర్రూర్ డిపో నుండి బయలుదేరి, సోమవారం పాంచారామాల దర్శనం చేసుకొని, మంగళవారం తొర్రూర్ డిపోకు తిరిగి చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో భాగంగా దర్శించబడే పవిత్ర స్థలాలలో అమరారామం (అమరావతి), సోమనాథం (భీమవరం), రామలింగేశ్వర స్వామి దేవాలయం (పాలకొల్లు), ద్రాక్షారామం, కుమారారామం (సామర్లకోట) ఉన్నాయని, భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సు మొత్తం 36 సీట్లు లభ్యమవుతాయని, టికెట్ ధర రూ.2200/- మాత్రమేగా నిర్ణయించబడిందని పేర్కొన్నారు. కనీసం 30 మంది భక్తులు నమోదు అయిన తర్వాత టూర్ బయలుదేరుతుందని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్టిసితో భక్తితో, భద్రంగా తమ యాత్రను పూర్తి చేసుకోవాలని తొర్రూర్ డిపో మేనేజర్ ప్రకటన ద్వారా కోరారు. ఆన్లైన్ బుకింగ్ సర్వీస్ నెంబర్ 80744 వినియోగించాలని సూచించారు. అదేవిదంగా "అరుణాచలం" 03నవంబర్2025రోజు మధ్యాహం 15:00 కి బయలుదేరి స్వయం భూ వరసిద్ధి వినాయక దేవస్థానం కాణిపాకం, శ్రీ లక్ష్మినారాయణ గోల్డెన్ టెంపుల్, సిరిపురం, అరుణాచలేశ్వరాలయం తిరువాన్నామలై, జోగులాంబ ఆలయం అలంపూర్, బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దర్శించుకొని 06నవంబర్ 2025 రోజు తిరిగి డిపో చేరుకుంటుందని, దీనిని ఆన్లైన్ బుకింగ్ కొరకు సర్వీస్ నెంబర్ 80745 వినియోగించాలని తెలిపారు. వివరాలు, బుకింగ్స్ కొరకు 8074474984, 7032182456, 9959226053 నంబర్లను సంప్రదించవచ్చని తొర్రూర్ డిపో మేనేజర్ పేర్కొన్నారు.

# బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలి

### -దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి
### -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బక్కి వెంకటయ్య




**హైదరాబాద్, ప్రజాజ్వాల:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 ఉద్యోగం పొందిన వారు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలపాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలు ఆకాంక్షించారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి,గిరిజన సంక్షేమ శాఖ,మైనారిటీ సంక్షేమం,వ్యక్తుల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిమ్మల్ని తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములను చేసే గొప్ప బాధ్యత మీకు లభించింది.ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్.మీ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి పనిచేయాలి.దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు...నిస్సహాయులకు సహాయం చేయండి..పేదలకు అండగా నిలవండి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి.సమర్ధవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలి. అని ఉత్తీర్ణులు అయిన వారితో అన్నారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య, మంత్రికి గ్రూప్ 2 ఉద్యోగులు శాలువాతో సన్మానం చేసి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చైర్మన్ వెంకటయ్యలతో పాటు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి ఘోష్ ఐఏఎస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్,సోషల్ వెల్ఫేర్ కమిషనర్ మరియు జాయింట్ డైరెక్టర్లు,సోషల్ వెల్ఫేర్ అధికారులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,ఇతర ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# జీడిమెట్ల పోలీసులు యువతకు స్ఫూర్తి

### - మహా రక్తదానంతో వందల మంది ప్రాణాలకు రక్షకులయ్యారు
### - ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌కు నిమ్స్ డైరెక్టర్ సన్మానం



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
శాంతిభద్రతల పరిరక్షణలో నిర్విరామంగా సేవలందిస్తోన్న నగర పోలీసులు మహా రక్తదానంతో వేలాదిమంది ప్రాణాలకు రక్షకులయ్యారని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప కొనియాడారు. మంగళవారం నిమ్స్ ఆసుపత్రిలో అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌తో కలిసి జీడిమెట్ల ఠాణా ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌ను సన్మానించారు. పోలీసులు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల ఠాణాలో మహా రక్తదానం ఏర్పాటు చేయగా.. 412 మంది స్థానికులు పాల్గొని రక్తదానం చేశారు. ఇందులో 146మంది నిమ్స్ బ్లడ్ బ్యాంకుకు రక్తాన్ని దానం చేశారు. వీరి రక్తం వేలాదిమంది ప్రాణాల్ని నిలుపుతుందని, నేటి యువతకు స్ఫూర్తినిచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని డైరెక్టర్ అభినందించారు. ప్రస్తుతం అత్యవసర కేసులు, అవయవ మార్పిడీ సమయంలో రక్తం కొరత ఇబ్బందిగా మారుతోందన్నారు. జీడిమెట్ల పోలీసులు స్ఫూర్తితో యువత రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ.. రక్తదానం చేసేందుకు చాలామంది భయపడుతుంటారని.. ఒక్కసారి చేస్తే దాని విలువ తెలిసి ప్రతీసారి నిలబడేందుకు చాలా మంది ముందుకొస్తుంటారన్నారు. ఆ భయాన్ని పోగొట్టేందుకు, రక్తదానం విలువ చెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. 412 మంది ముందుకొచ్చి రక్తదానం చేశారని.. ఇందులో ఎక్కువ మంది మొదటిసారి దాతలే ఉన్నారన్నారు. ఈ రక్తనిల్వల్లో నిమ్స్ కి 146.. మిగతావి తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ కి అందజేసినట్లు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
### పాలకుర్తి మండలంలో రైతులకు విత్తనాల పంపిణీ



**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణంలో జాతీయ స్థాయిలో అమలు అవుతున్న జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ (ప్యాడీ) జాతీయ నూనెగింజల మిషన్ (గ్రౌండ్‌నట్) కార్యక్రమాల కింద రైతులకు విత్తనాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షైక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రైతు దేశానికి వెన్నెముక. రైతు బలంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. అందుకే ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తోంది అని వారు పేర్కొన్నారు. రైతులు పండించే ప్రతి గింజకు విలువ దక్కేలా చర్యలు తీసుకుంటామని యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. నాణ్యమైన విత్తనాల పంపిణీతో పాటు వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా దిగుబడులు పెంచడం లక్ష్యమని తెలిపారు. అలాగే రైతులు ఈ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, మద్దతు ధరలు, మరియు సాంకేతిక సాయం ద్వారా తమ వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి రైతు సంతోషంగా, స్వావలంబిగా ఉండడం నా లక్ష్యం. రైతులకు అవసరమైన సహకారం అందించడానికి ఎల్లప్పుడూ నేను ముందుంటాను. రైతు కష్టానికి గౌరవం దక్కేలా కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ మండల అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు నాగన్న, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

## పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల ఆశీర్వాదం













**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
బిఆర్ఎస్ ఎల్పీ, విప్ కెపి.వివేకానంద్ పుట్టిన రోజును పురస్కరించుకొని మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేలు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, హుజూర్ నగర్ ఇంచార్జి ఓ నర్సింహా రెడ్డి హాజరై కెపి వివేకానంద్ కి పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దండముడి కాలనీలోని తన స్వగృహంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , రుద్ర అశోక్ , పోలే శ్రీకాంత్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ "మా ఎమ్మెల్యే ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానిక ప్రజలకు మరింత సౌకర్యాలు అందించడంలో ఎమ్మెల్యే పాత్ర విశేషం. ఆయనకు చిరకాల ఆయురారోగ్యాలు కలగాలని, మరింత ప్రజా సేవ చేసే అవకాశాలు లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఎమ్మెల్యే ఈ సన్మానం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సేవలో ఎప్పటికప్పుడు ముందుండి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,



కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేకి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం

**-భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది**
**-పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు**
**-వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**



**కొల్చారం, ప్రజాజ్వాల:**
వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టమని, భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుందని, పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు జరుగుతుందని వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. మంగళవారం కొల్చారం మండలంలో రైతులకు అవగాహన కల్పించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముంది, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టరాదని తెలిపారు.

**కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది**
వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి ప్రమాదం ఉంది అన్నారు.

**పొలాన్ని కలియ దున్నితే కలిగే లాభాలు**
కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమిని చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుంది. ఇలా చేయడం వల్ల నీటి నిలువ చేసుకునే సామర్థ్యం పెరిగి కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2శాతం నత్రజని(యూరియా) 4శాతం ఫాస్ఫరస్ అదనంగా అందిస్తుంది. నేలలో కరుగని మూలకాలనూ పంటకు అనుకూలంగా మార్చుతుంది.

**ఎనిమిది రోజులు ముందుగా దున్నాలి**
చాలామంది రైతులు వరినాటు వేసే సమయంలో మొదటిసారి దున్నుడుకు, రెండోసారి దున్నుడుకు మధ్య నాలుగు నుంచి ఐదురోజుల సమయం మాత్రమే తీసుకుంటారు. దీనివల్ల వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోవు. ఇలాంటి సమయంలో పశువులను అందులో వదిలితే అటు, ఇటు తిరగడం, పొలంలో పేడ, మూత్ర విసర్జన చేయడం ద్వారా త్వరగా కుళ్లిపోయి భూసారంతోపాటు పంట దిగుబడి 5 శాతం పెరుగుతుంది. లేదంటే అందులోనే కలియదున్ని కనీసం ఎనిమిది రోజుల సమయం తీసుకుని రెండోసారి దున్నాలి. వీలైతే మొదటిసారి రోటోవేటర్‌తో దున్నితే గడ్డి, కొయ్యకాలు చిన్న, చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్నినప్పుడు ఎలాంటి సమస్య ఉండదు. దున్నే ముందు ఎకరానికి క్వింటాలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోతాయి. జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుందని వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఎర్రవెల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలకాలం భగవంతుడి ఆశీర్వచనలతో, ప్రజల దీవెనలతో ప్రజా సేవకు అంకితమవ్వాలని కేసీఆర్ ఎమ్మెల్యేని ఆశీర్వదించారు. పెద్దలు కేసీఆర్ ని కలిసిన వారిలో ఎమ్మెల్యేతో పాటుగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఉన్నారు.

# "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి..

**-ఈనెల 25తో ముగియనున్న సర్వే, -కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రాజేంద్రనగర్, ప్రజాజ్వాల:**
తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ -2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది.

రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25వ తేదీతో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి జిల్లా ప్రజలు ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు.



# స్పోర్ట్స్

## 57 బంతుల్లో సరికొత్త చరిత్ర.. 24 ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసిన పసికూన ప్లేయర్..



హరారేలో జింబాబ్వేతో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ కేవలం 127 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా, తొలి ఇన్నింగ్స్ ఆడుతున్న జింబాబ్వే మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. జింబాబ్వే ఆల్ రౌండర్ బ్రాడ్ ఎవాన్స్ టెస్ట్ క్రికెట్‌లో కొత్త రికార్డు సృష్టించాడు. కేవలం 9.3 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే టాస్ గెలిచి ఆఫ్ఘనిస్తాన్‌పై బౌలింగ్ ఎంచుకుంది. దీని ప్రకారం, మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు మంచి ఆరంభాన్ని ఇచ్చింది. కానీ 77 పరుగుల వద్ద 2వ వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత ఆఫ్ఘన్ బ్యాట్స్‌మెన్స్ పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఫలితంగా, ఆఫ్ఘనిస్తాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 127 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఫ్ఘనిస్తాన్ జట్టు తక్కువ స్కోరు సాధించడానికి ప్రధాన కారణం బ్రాడ్ ఎవాన్స్. ఈ మ్యాచ్‌లో ఇవాన్స్ 57 బంతులు వేసి కేవలం 22 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో పాటు, జింబాబ్వే తరపున ఒక టెస్ట్ మ్యాచ్‌లో అత్యల్పంగా 5 వికెట్లు తీసిన రికార్డును కూడా అతను సృష్టించాడు. గతంలో ఈ రికార్డు జింబాబ్వే మాజీ కెప్టెన్ హీత్ స్ట్రీక్ పేరిట ఉండేది. 2001లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో స్ట్రీక్ 27 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. దీనితో, జింబాబ్వే తరపున ఒక టెస్ట్‌లో అతి తక్కువ పరుగులకు ఐదు వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 24 సంవత్సరాల క్రితం నెలకొల్పిన రికార్డును బ్రాడ్ ఎవాన్స్ ఇప్పుడు బద్దలు కొట్టాడు. ఆఫ్ఘనిస్తాన్‌పై కేవలం 22 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి అతను కొత్త చరిత్ర సృష్టించాడు. దీనితో, జింబాబ్వే తరపున అతి తక్కువ పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసిన బౌలర్‌గా బ్రాడ్ ఎవాన్స్ నిలిచాడు.

## ఓరే ఆజామూ.. 100 లేకుండా 1,000 పూర్తి చేశావుగా.. రిటైర్మెంట్ ప్లాన్ చేస్తేనే బెటర్..?



రావల్పిండిలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో పాకిస్తాన్ సీనియర్ ప్లేయర్ బాబర్ ఆజం పేలవ ఫాంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో 1000 రోజులుగా పడుతోన్న ఇబ్బంది నుంచి మరోసారి తప్పించుకోలేకపోయాడు. పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజం మూడేళ్లుగా టెస్ట్ సెంచరీ చేయలేదు. దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌లో కూడా ఈ నిరీక్షణ కొనసాగుతోంది. లాహోర్‌లో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో బాబర్ 23, 42 పరుగుల వద్ద ఔటయ్యాడు. దక్షిణాఫ్రికాతో ప్రస్తుతం రావల్పిండిలో జరుగుతున్న 2వ టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అతను కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అంటే 2022 నుంచి 28 టెస్ట్ ఇన్నింగ్స్‌లు ఆడిన బాబర్ ఒక్క సెంచరీ కూడా చేయలేకపోయాడు. బాబర్ ఆజం చివరిసారిగా 2022లో టెస్ట్ సెంచరీ చేశాడు. అతని చివరి స్కోరు న్యూజిలాండ్‌పై కరాచీలో 161 పరుగులు. అప్పటి నుంచి అతను మూడంకెల స్కోరును చేరుకోలేకపోవడం ఆశ్చర్యకరం.అంతేకాదు, గత 28 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో అతను కేవలం 651 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్య, అతను కేవలం 3 హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. అంటే కేవలం 24 సగటుతో పరుగులు చేసిన బాబర్ ఆజంను జట్టు నుంచి తొలగించడం పీసీబీ ప్రారంభించిన సంగతి తెలిసిందే.10 పరుగులకే ఆలౌట్.. 5 బంతుల్లోనే మ్యాచ్ రిజల్ట్‌మొత్తం 1030 రోజులుగా టెస్ట్ సెంచరీల కరువుతో బాధపడుతున్న బాబర్ ఆజం ఇప్పుడు టెస్ట్ జట్టు నుంచి తప్పించబడే ప్రమాదం ఉంది. అయితే, దక్షిణాఫ్రికాతో జరిగే 2వ టెస్ట్ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌తో అతను తన వెయ్యి రోజుల నిరీక్షణకు ముగింపు పలుకుతాడో లేదో చూడాలి.మ్యాచ్ పరిస్థితి..రెండో టెస్ట్‌లో టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన జట్టు రెండో రోజు 333 పరుగులకు ఆలౌట్ అయింది. షఫిక్ 57, మసూద్ 87, షకీల్ 66, ఆఘా 45 మినహా మరెవరూ కీలక ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. సౌతాఫ్రికా బౌలర్లలో మహరాజా 7 వికెట్లు, హార్మర్ 2, రబడా 1 వికెట్ పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన సౌతాఫ్రికా 1 వికెట్ నష్టానికి 22 పరుగులు చేసింది.

## గాయంతో టీమిండియాకు దూరం.. కట్‌చేస్తే.. కెప్టెన్‌గా రిషబ్ పంత్ రీఎంట్రీ.. ఎప్పుడంటే?



దక్షిణాఫ్రికా జట్టు పర్యటన కోసం భారతదేశానికి వస్తోంది. వారి పర్యటన టెస్ట్ సిరీస్ తో ప్రారంభమవుతుంది. అయితే, దానికి ముందు, రిషబ్ పంత్ కెప్టెన్సీకి సంబంధించి కొన్ని పెద్ద వార్తలు ఉన్నాయి. దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌కు ముందు రిషబ్ పంత్‌కు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. ఆయన కెప్టెన్‌గా నియమితులవ్వడం గమనార్హం. దక్షిణాఫ్రికాతో జరిగే రెండు మ్యాచ్‌లలో ఇండియా ఏ జట్టుకు నాయకత్వం వహించేందుక సిద్ధమయ్యాడు. భారత జట్టు దక్షిణాఫ్రికా పర్యటన వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. ఈ దక్షిణాఫ్రికా పర్యటన టెస్ట్ సిరీస్‌తో ప్రారంభమవుతుంది. ఇందులో మొదటి మ్యాచ్ నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్‌ల సిరీస్ కోల్‌కతాలో జరుగుతుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఈ 2 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా పంత్..భారత పర్యటనలో టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు, దక్షిణాఫ్రికా ఇండియా ఏతో రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు కూడా ఆడుతుంది. రిషబ్ పంత్ ఈ రెండు మ్యాచ్‌లలో ఆడటమే కాకుండా జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించనున్నాడు. అయితే, ఇండియా ఏ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరిగే రెండు నాలుగు రోజుల మ్యాచ్‌ల షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. గాయం తర్వాత రీఎంట్రీకి రెడీ..గాయం కారణంగా రిషబ్ పంత్ ప్రస్తుతం టీం ఇండియాకు దూరంగా ఉన్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో అతని కాలికి గాయం అయింది. ఆ గాయం నుంచి కోలుకున్న పంత్ తిరిగి మైదానంలోకి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌లో పంత్ తిరిగి వస్తాడని భావిస్తున్నారు. అందుకే బీసీసీఐ మ్యాచ్ ప్రాక్టీస్ కోసం అతన్ని ఇండియా ఏ జట్టులో చేర్చడమే కాకుండా, అతనికి ఆదేశాన్ని కూడా ఇచ్చింది. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా పూర్తి స్థాయి సిరీస్‌లో తలపడతాయి. అంటే ఇందులో టెస్ట్ సిరీస్ మాత్రమే కాకుండా వన్డే, టీ20ఐ సిరీస్‌లు కూడా ఉంటాయి. పూర్తి షెడ్యూల్ విడుదలైంది. కోల్‌కతాలో నవంబర్ 18న తొలి టెస్ట్ ముగిసిన తర్వాత, రెండవ టెస్ట్ నవంబర్ 22 నుంచి గౌహతిలో జరుగుతుంది. రెండు టెస్ట్‌ల సిరీస్ తర్వాత మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతుంది. ఇది నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీలలో జరుగుతుంది. మొదటి వన్డే రాంచీలో, రెండవ వన్డే రాయ్‌పూర్‌లో, మూడవ వన్డే విశాఖపట్నంలో జరుగుతుంది. పర్యటన ముగింపులో, దక్షిణాఫ్రికా 5 మ్యాచ్‌ల టీ20ఐ సిరీస్‌ను ఆడుతుంది. ఇందులో మొదటి మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో, డిసెంబర్ 11న చండీగఢ్‌లో, డిసెంబర్ 14న ధర్మశాలలో, డిసెంబర్ 17న లక్నోలో, డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.



## వేటుకు అసలు కారణం డ్రెస్సింగ్ రూం మ్యాటర్..

రిజ్వాన్ స్థానంలో పేస్ బౌలర్ షాహీన్ షా అఫ్రిదిని వన్డే కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై పాకిస్తాన్ క్రికెట్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రిజ్వాన్ మతపరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ జట్టులో మరోసారి కెప్టెన్సీ మార్పు వివాదాస్పదంగా మారింది. ఇటీవల మహ్మద్ రిజ్వాన్‌ను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, అతని స్థానంలో షాహీన్ షా అఫ్రిదిని నియమించిన విషయం తెలిసిందే. అయితే, ఈ నిర్ణయం కేవలం పేలవమైన ప్రదర్శన కారణంగా తీసుకోలేదని, డ్రెస్సింగ్ రూమ్‌లో రిజ్వాన్ మతపరమైన 'సంస్కృతి'ని ఎక్కువగా ప్రోత్సహించడం కూడా ఒక కారణంగా ఉందని మాజీ పాకిస్తాన్ క్రికెటర్ రషీద్ లతీఫ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ ఆరోపణలు..పాకిస్తాన్ మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ రషీద్ లతీఫ్ ఒక సోషల్ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రిజ్వాన్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడానికి ప్రధాన కోచ్ మైక్ హెస్సన్ కారణమని ఆరోపించారు. లతీఫ్ ప్రకారం, కోచ్ మైక్ హెస్సన్‌కు డ్రెస్సింగ్ రూమ్‌లో రిజ్వాన్ ప్రచారం చేస్తున్న మతపరమైన ఆచారాలు, సంస్కృతి నచ్చలేదు. "ఆ సంస్కృతిని డ్రెస్సింగ్ రూమ్ నుంచి తొలగించాలని హెస్సన్ కోరుకుంటున్నాడు" అని లతీఫ్ పేర్కొనడం గమనార్హం.గాజా-ఇజ్రాయెల్ సంఘర్షణ సమయంలో రిజ్వాన్ బహిరంగంగా పాలస్తీనాకు మద్దతు ప్రకటించడం కూడా అతని తొలగింపునకు ఒక కారణమని లతీఫ్ అన్నారు. "కేవలం పాలస్తీనా జెండాను పట్టుకున్నందుకే కెప్టెన్ పదవి నుంచి తొలగిస్తారా?" అని ఆయన ప్రశ్నించారు. మహ్మద్ రిజ్వాన్ ఆటతో పాటు తన మత విశ్వాసాలను బహిరంగంగా వ్యక్తం చేస్తారనే విషయం తెలిసిందే. జట్టులోని సభ్యులు కూడా మతపరమైన ఆచారాలను పాటించేలా రిజ్వాన్ ప్రోత్సహించేవారని పలు నివేదికలు చెబుతున్నాయి. పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్ ఇమామ్-ఉల్-హక్ గతంలో ఒక ఇంటర్వ్యూలో రిజ్వాన్ నాయకత్వ శైలి గురించి మాట్లాడుతూ, రిజ్వాన్ హోటల్ గదుల్లో ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారని, నమాజ్ సమయాల కోసం వాట్సాప్ గ్రూపులు సృష్టిస్తారని, నమాజ్ గదిలోకి ముస్లిమేతరులను అనుమతించరని వెల్లడించారు. మాజీ పాకిస్తాన్ క్రికెటర్ అహ్మద్ షెహజాద్ కూడా రిజ్వాన్‌ను లక్ష్యంగా చేసుకుని, పేలవమైన ప్రదర్శనను కప్పిపుచ్చుకోవడానికి 'మతపరమైన కార్డు'ను ఉపయోగిస్తున్నారని విమర్శించారు. పీసీబీ అధికారిక వివరణ..పాకిస్తాన్ క్రికెట్ బోర్డు రిజ్వాన్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడానికి అధికారికంగా ఎటువంటి కారణాన్ని ప్రకటించలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జట్టు పేలవ ప్రదర్శన (గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించడం)తోపాటు కొన్ని ద్వైపాక్షిక సిరీస్‌లలో ఓటమి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు పేర్కొంది. సెలక్షన్ కమిటీ, వైట్-బాల్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్‌ల సమావేశం తర్వాత ఈ కెప్టెన్సీ మార్పు జరిగిందని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. రిజ్వాన్ స్థానంలో పేస్ బౌలర్ షాహీన్ షా అఫ్రిదిని వన్డే కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై పాకిస్తాన్ క్రికెట్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రిజ్వాన్ మతపరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## 20 బంతుల చితక్కొట్టుడు.. 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదిన టీమిండియా ప్లేయర్.. ఎవరంటే.?



టీమిండియా తరపున ఈ ఆటగాడు మొత్తం 49 మ్యాచ్‌లు ఆడాడు. వికెట్‌కీపర్, బ్యాట్స్‌మెన్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. అతడెవరో కాదు వృద్ధిమాన్ సాహా. ఇందులో 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. చివరిసారిగా 2021లో భారత టెస్ట్ జట్టులో కనిపించిన సాహా.. ఇప్పుడు అన్ని ఫార్మాట్లకు గుడ్ బై చెప్పాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సాహిల్ చౌహాన్ అనే ఆటగాడి పేరిట ఉంది. సైప్రస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఎస్టోనియా తరపున ఆడిన సాహిల్ కేవలం 27 బంతుల్లోనే సెంచరీ చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. అయితే, ఓ టీమిండియా మాజీ ఆటగాడు కేవలం 20 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన సంగతి చాలామంది తెలియదు. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో జరగలేదు. ఇది ప్రతిష్టాత్మక క్లబ్ మ్యాచ్‌లో జరిగింది. ఇంతటి విస్ఫోటక సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్ మరెవరో కాదు వృద్ధిమాన్ సాహా. 2018లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ నిర్వహించిన %u%20 టోర్నమెంట్‌లో వృద్ధిమాన్ సాహా కేవలం 20 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్లు తలబడ్డాయి. మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన వృద్ధిమాన్ సాహా అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. అంతేకాదు ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి కేవలం 20 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తొలి బంతి నుంచే అద్భుతమైన బ్యాటింగ్ కనబరిచిన వృద్ధిమాన్ సాహా.. ఈ మ్యాచ్‌లో 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. దీని ద్వారా అతను 20 బంతుల్లో 102 పరుగులు సాధించాడు. వృద్ధిమాన్ సాహా చేసిన ఈ అద్భుతమైన సెంచరీ సహాయంతో, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్టు బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్ నిర్దేశించిన 152 పరుగుల లక్ష్యాన్ని కేవలం 7 ఓవర్లలోనే ఛేదించి 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. 7 సంవత్సరాల క్రితం వృద్ధిమాన్ సాహా చేసిన ఈ పేలుడు సెంచరీ దేశీయ గడ్డపై ఇప్పటివరకు సాధించిన వేగవంతమైన సెంచరీగా రికార్డుల్లోకి ఎక్కింది. సాహా కెరీర్ విషయానికొస్తే.. 2010లో టీమ్ ఇండియా తరపున అరంగేట్రం చేసిన వృద్ధిమాన్ సాహా 40 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఆడాడు. ఈ సమయంలో అతడు 56 ఇన్నింగ్స్‌లు ఆడి 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలతో మొత్తం 1353 పరుగులు సాధించాడు. అదేవిధంగా, భారత్ తరపున 9 వన్డేలలోనూ వికెట్ కీపర్‌గా ఆడిన సాహా కేవలం 41 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

## రోహిత్, గిల్ కాదు.. అడిలైడ్‌లో మారిన టీమిండియా ఓపెనింగ్ జోడీ.. గంభీర్ షాకింగ్ నిర్ణయం?



గతంలో, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో, రోహిత్ శర్మ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉన్నప్పుడు, సిడ్నీ టెస్ట్ సమయంలో తనను తాను జట్టు నుంచి తప్పించుకున్నాడు. ఇప్పుడు, గౌతమ్ గంభీర్ రోహిత్ శర్మను వన్డే సిరీస్‌లో తప్పించే రిస్క్ తీసుకోవచ్చు. అక్టోబర్ 23న పెర్త్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే జరగనుంది. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో వర్షం కారణంగా అంతరాయం కలిగిన మ్యాచ్‌లో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఇక రెండో మ్యాచ్ 23 నుంచి అడిలైడ్ ఓవల్‌లో జరగనుంది. ఈ వన్డేకు ముందు, జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కొత్త ఓపెనర్‌ను కనుగొన్నాడు. ఆ కొత్త ఓపెనర్లు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..అక్టోబర్ 23న పెర్త్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే జరగనుంది. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో వర్షం కారణంగా అంతరాయం కలిగిన మ్యాచ్‌లో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఇక రెండో మ్యాచ్ 23 నుంచి అడిలైడ్ ఓవల్‌లో జరగనుంది. ఈ వన్డేకు ముందు, జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కొత్త ఓపెనర్‌ను కనుగొన్నాడు. ఆ కొత్త ఓపెనర్లు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే అక్టోబర్ 23న అడిలైడ్ ఓవల్‌లో జరగనుంది. తొలి వన్డేలో బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు ఓపెనింగ్ జోడీ శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ కూడా మార్పులకు లోనయ్యే అవకాశం ఉంది. తొలి వన్డేలో రోహిత్ శర్మ లేదా గిల్ ఇద్దరూ పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు, ఒత్తిడి రోహిత్ శర్మపై ఉంది. ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవడంలో పేరుగాంచిన కోచ్ గౌతమ్ గంభీర్ రెండవ వన్డేలో కొన్ని పెద్ద మార్పులను చేసే ప్లాన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే అక్టోబర్ 23న అడిలైడ్ ఓవల్‌లో జరగనుంది. తొలి వన్డేలో బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు ఓపెనింగ్ జోడీ శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ కూడా మార్పులకు లోనయ్యే అవకాశం ఉంది. తొలి వన్డేలో రోహిత్ శర్మ లేదా గిల్ ఇద్దరూ పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు, ఒత్తిడి రోహిత్ శర్మపై ఉంది. ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవడంలో పేరుగాంచిన కోచ్ గౌతమ్ గంభీర్ రెండవ వన్డేలో కొన్ని పెద్ద మార్పులను చేసే ప్లాన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.అక్టోబర్ 23న అడిలైడ్ ఓవల్‌లో జరిగే రెండో వన్డేకు ముందు, భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఓపెనింగ్ జోడీ సమస్యను పరిష్కరించే సవాలును ఎదుర్కొంటున్నాడు. మొదటి వన్డేలో, రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. కానీ, ఈ ఇద్దరి నుంచి ఆశించిన ఫలితం మాత్రం భారత జట్టుకు దక్కలేదు.అక్టోబర్ 23న అడిలైడ్ ఓవల్‌లో జరిగే రెండో వన్డేకు ముందు, భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఓపెనింగ్ జోడీ సమస్యను పరిష్కరించే సవాలును ఎదుర్కొంటున్నాడు. మొదటి వన్డేలో, రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. కానీ, ఈ ఇద్దరి నుంచి ఆశించిన ఫలితం మాత్రం భారత జట్టుకు దక్కలేదు.ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ రోహిత్ శర్మను జట్టు నుంచి తప్పించి, అక్టోబర్ 23న అడిలైడ్‌లో జరిగే రెండో వన్డేకు యశస్వి జైస్వాల్‌ను ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. రోహిత్ శర్మను జట్టులోకి తీసుకోకవడంపై గంభీర్ కీలక నిర్ణయం తీసుకోవచ్చు.ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ రోహిత్ శర్మను జట్టు నుంచి తప్పించి, అక్టోబర్ 23న అడిలైడ్‌లో జరిగే రెండో వన్డేకు యశస్వి జైస్వాల్‌ను ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. రోహిత్ శర్మను జట్టులోకి తీసుకోకవడంపై గంభీర్ కీలక నిర్ణయం తీసుకోవచ్చు.యశస్వి జైస్వాల్ కూడా భారత 15 మంది సభ్యుల జట్టులో చేరిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తన అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, గౌతమ్ గంభీర్ రోహిత్ శర్మను తప్పించి, జైస్వాల్, గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం ద్వారా పెద్ద రిస్క్ తీసుకోవచ్చు.యశస్వి జైస్వాల్ కూడా భారత 15 మంది సభ్యుల జట్టులో చేరిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తన అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, గౌతమ్ గంభీర్ రోహిత్ శర్మను తప్పించి, జైస్వాల్, గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం ద్వారా పెద్ద రిస్క్ తీసుకోవచ్చు.గతంలో, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో, రోహిత్ శర్మ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉన్నప్పుడు, సిడ్నీ టెస్ట్ సమయంలో తనను తాను జట్టు నుంచి తప్పించుకున్నాడు. ఇప్పుడు, గౌతమ్ గంభీర్ రోహిత్ శర్మను వన్డే సిరీస్‌లో తప్పించే రిస్క్ తీసుకోవచ్చు.గతంలో, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో, రోహిత్ శర్మ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉన్నప్పుడు, సిడ్నీ టెస్ట్ సమయంలో తనను తాను జట్టు నుంచి తప్పించుకున్నాడు. ఇప్పుడు, గౌతమ్ గంభీర్ రోహిత్ శర్మను వన్డే సిరీస్‌లో తప్పించే రిస్క్ తీసుకోవచ్చు.

# పొదుపు ఖాతాలపై కన్నేసిన ఐటీ శాఖ.. ఈ లావాదేవీలు చేస్తే జాగ్రత్త!




డబ్బు లావాదేవీలకు ప్రధాన వనరు పొదుపు ఖాతా. ఇక్కడ నగదు లావాదేవీలు ఎలక్ట్రానిక్‌గా జరిగితే అది ఎక్కడి నుండి వచ్చింది? ఎక్కడికి వెళ్లిందో తెలుసుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనవచ్చు. నగదు లావాదేవీలు చేసినప్పుడు, ఆదాయం ఎక్కడి నుండి వచ్చిందో.. ఆదాయపు పన్ను శాఖ కేవలం ధనవంతులకు మాత్రమే కాకుండా, సాధారణ ఆదాయం ఉన్నవారికి కూడా నోటీసులు జారీ చేస్తుంది. చాలా అసాధారణమైన లావాదేవీ జరిగితే, అది శాఖ దృష్టికి వస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి లావాదేవీ అతను ప్రకటించిన ఆదాయం కంటే ఎక్కువగా ఉంటే ఐటీ శాఖ దానిని గుర్తిస్తుంది. భారీ వ్యత్యాసం ఉన్న సందర్భాల్లో నోటీసు జారీ చేసి వివరణ అడుగుతుంది. డబ్బు లావాదేవీలకు ప్రధాన వనరు పొదుపు ఖాతా. ఇక్కడ నగదు లావాదేవీలు ఎలక్ట్రానిక్‌గా జరిగితే అది ఎక్కడి నుండి వచ్చింది? ఎక్కడికి వెళ్లిందో తెలుసుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనవచ్చు. నగదు లావాదేవీలు చేసినప్పుడు, ఆదాయం ఎక్కడి నుండి వచ్చిందో ఆధారాలు అందించాలి. ఐటీ గమనించగల కొన్ని ముఖ్యమైన పొదుపు ఖాతా లావాదేవీల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.సంవత్సరంలో పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్లు:మీరు ఒక సంవత్సరంలో మీ అన్ని పొదుపు ఖాతాలలో రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు జమ చేస్తే బ్యాంకులు దానిని ఆదాయపు పన్ను శాఖ దృష్టికి తీసుకువస్తాయి. ఆ నగదు అంతా ఎక్కడి నుండి వచ్చిందని అడుగుతూ మీకు ఐటీ నోటీసు రావచ్చు. ఆ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందో మీరు రుజువు చూపించాల్సి ఉంటుంది.మీ క్రెడిట్ కార్డ్ వినియోగం రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు, క్రెడిట్ కార్డ్ కంపెనీలు ఐటీ దృష్టికి తీసుకువస్తాయి. అదేవిధంగా మీరు రూ.1 లక్ష కంటే ఎక్కువ చెల్లింపు నగదు ద్వారా చేస్తే, అది కూడా ఐటీ దృష్టికి వస్తుంది.పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు:చాలా పెద్ద నగదు లావాదేవీలు నిర్వహించడం ఐటీ శాఖపై అనుమానాలను రేకెత్తిస్తుంది. అధిక నగదు ఉపసంహరణలు లేదా అధిక నగదు డిపాజిట్ల విషంలో ఐటీ శాఖ నోటీసులు పంపవచ్చు.ఆస్తి లావాదేవీ:30 లక్షల కంటే ఎక్కువ విలువైన ఏదైనా స్థిరాస్తిని కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమాచారాన్ని సబ్-రిజిస్ట్రేషన్ విభాగం ఐటీ విభాగానికి పంపుతుంది. ఐటీ విభాగం దీనిని ధృవీకరిస్తుంది.ఒక నిష్క్రియాత్మక ఖాతా అకస్మాత్తుగా యాక్టివ్ అయితే.. చాలా కాలంగా నిష్క్రియంగా ఉన్న బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా మారి, అతి త్వరలో మరిన్ని లావాదేవీలు ప్రారంభించినట్లయితే అది ఐటీతో అనుమానాలను రేకెత్తిస్తుంది. నోటీసు జారీ చేసి వివరణ కోరవచ్చు. అదేవిధంగా అధిక విలువ కలిగిన విదేశీ కరెన్సీ లావాదేవీలు, ఐటీఆర్‌లో ప్రకటించిన సమాచారంలో వ్యత్యాసాలు, బ్యాంకు నివేదించిన వడ్డీ ఆదాయం మొదలైన పరిస్థితులు కూడా ఐటీ శాఖ దృష్టిని ఆకర్షిస్తాయి.

# ప్రతిరోజూ బంగారం ధరలను నిర్ణయించేది ఎవరో తెలుసా?




దేశంలో బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. రాబోయే నెలల్లో గోల్డ్ రేట్ రూ. 2 లక్షల మార్క్ దాటే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే అసలు ఏరోజుకారోజు బంగారం ధరలు నిర్ణయించేది ఎవరు? బంగారం ధరలు ఒక్కో ఊరిలో ఒక్కోరకంగా ఎందుకు ఉంటాయి? ఇలాంటి డౌట్స్ మీకూ వచ్చాయా? అయితే ఇది మీ కోసమే.. బంగారం ధరలు ఏరోజుకారోజు మారడం మనం గమనిస్తూనే ఉన్నాం. అదేవిధంగా బంగారం ధరలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉండడం కూడా మనం చూస్తునే ఉన్నాం. అయితే అసలు దీనికి గల కారణాలేంటి? రోజులో ఏ సమయానికి బంగారం ధరలు నిర్ణయిస్తారు? ఎవరు నిర్ణయిస్తారు? బంగారం ధరను నిర్ణయించే వ్యవస్థను లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను వెల్లడిస్తుంది. ఉదయం 10:30 గంటలకు ఒకసారి, మధ్యాహ్నం 3:00 గంటలకు మరోసారి బంగారం ధరలను ప్రకటిస్తుంది. దీన్ని బట్టి ప్రపంచమంతా బంగారం ధరలు అమలు అవుతుంటాయి. దేశాలు తమ టైమ్ జోన్ ప్రకారం ధరలను నిర్ణయించుకుంటాయి. భారత్ లో ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఇండియన్ కరెన్సీలో ఈ ధరలను విడుదల చేస్తుంది. అయితే లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ అనేది సొంతంగా ధరలను నిర్ణయించదు. గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్, డాలర్-రూపాయి మారకం విలువ, ఇంపోర్ట్ ఫీజులు, డిమాండ్ అండ్ సప్లై వంటి అంశాలు పరిగణలోకి తీసుకుని ఈ ధరని నిర్ణయిస్తుంది. దీనికంటూ కొన్ని ప్రత్యేకమైన విధివిధానాలుంటాయి. దాన్ని బట్టే ధరలను లెక్క కడుతుంది. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా..బంగార ధర ప్రతి చోటా ఒకేలా ఉండదు. దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కో ధర ఉంటుంది. స్థానిక జ్యువెలర్స్ అసోసియేషన్ల రూల్స్ ప్రకారం అలాగే స్టేట్ ట్యాక్స్‌లకు అనుగుణంగా బంగారం ధరలు ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. అయితే ఈ మార్పు మరీ ఎక్కువగా ఉండదు. నగరాన్ని బట్టి కొద్ది స్థాయిలో మాత్రమే ధరల్లో మార్పులు కనిపిస్తాయి. వీటిని స్పాట్ రేట్స్ అంటారు. స్పాట్ రేట్స్ ను లోకల్ బులియన్ అసోసియేషన్స్ నిర్ణయిస్తాయి.




# బిజినెస్

## వందే భారత్ స్లీపర్ రైలు.. విమానం లాంటి సదుపాయాలు.. కళ్లు చెదిరే డిజైన్



ఈ రైలును (భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్) తయారు చేస్తోంది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (%×జఖీ%) డిజైన్, సాంకేతిక సహాయాన్ని అందిస్తోంది. కైనెట్ రైల్వే సొల్యూషన్స్‌కు ఇలాంటి 120 రైళ్లను నిర్మించే కాంట్రాక్టు లభించింది.. భారత రైల్వేలు త్వరలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ వెర్షన్‌ను ప్రారంభించనున్నాయి. ఇప్పటివరకు చైర్ కార్‌గా మాత్రమే అందుబాటులో ఉన్న ఈ రైలు ఇప్పుడు సుదూర రాత్రిపూట ప్రయాణాలకు మరింత సౌకర్యవంతంగా మారుతుంది. వందేభారత్ ప్రారంభించినప్పటి నుండి దాని వేగానికి ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు, దాని స్లీపర్ వెర్షన్ ప్రయాణీకులకు లగ్జరీ, సాంకేతికత పరిపూర్ణ సమ్మేళనాన్ని తెస్తుంది. వందే భారత్ స్లీపర్ రైలు కోసం మొదటి కోచ్ నమూనాను ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 16వ అంతర్జాతీయ రైల్వే పరికరాల ప్రదర్శన 2025లో ఆవిష్కరించారు. కైనెట్ రైల్వే సొల్యూషన్స్ అనే ఇండో-రష్యన్ జాయింట్ వెంచర్ ద్వారా రూపొందించబడిన ఈ మోడల్ ఆధునిక, ఆకర్షణీయమైన, ప్రయాణీకులకు అనుకూలమైన రూపాన్ని కలిగి ఉంది. ప్రజా కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందు, (రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్) ద్వారా విస్తృతమైన ట్రయల్ రన్‌లు నిర్వహిస్తారు. అన్ని భద్రత, పనితీరు పారామితులను తనిఖీ చేసిన తర్వాత మాత్రమే దీనికి ఆమోదం లభిస్తుంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం




బంగారం అనే పదం వినగానే నగలు, నాణేలు, పెట్టుబడులు గుర్తుకు వస్తాయి. కానీ మీరు ఎప్పుడైనా తినదగిన బంగారం గురించి విన్నారా? నిజానికి, మెరిసే పసుపు లోహం ఇప్పుడు స్వీట్లు, కేకులు, రాజ వంటకాలతో పాటు తళుక్కుమంటోంది. ఈ ధోరణి విదేశాలలోనే కాకుండా భారతదేశంలో కూడా ప్రజాదరణ పొందుతోంది. బంగారం అనే పదం వినగానే నగలు, నాణేలు, పెట్టుబడులు గుర్తుకు వస్తాయి. కానీ మీరు ఎప్పుడైనా తినదగిన బంగారం గురించి విన్నారా? నిజానికి, మెరిసే పసుపు లోహం ఇప్పుడు స్వీట్లు, కేకులు, రాజ వంటకాలతో పాటు తళుక్కుమంటోంది. ఈ ధోరణి విదేశాలలోనే కాకుండా భారతదేశంలో కూడా ప్రజాదరణ పొందుతోంది. కానీ ఒక ప్రశ్న తలెత్తుతుంది. తినదగిన బంగారం అంటే ఏమిటి? తినడానికి సురక్షితమేనా? ముఖ్యంగా, దాని ధర ఎంత? ముందుగా, "తినదగిన బంగారం" అనేది వేరే రకమైన లోహం కాదని తెలుసుకోవడం ముఖ్యం. ఇది మనకు ఆభరణాలుగా తెలిసిన అదే నిజమైన బంగారం. తేడా ఏమిటంటే దాని స్వచ్ఛత, దానిని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే ప్రక్రియ. తినదగిన బంగారాన్ని అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ ద్వారా శుద్ధి చేసి తయారు చేస్తారు. దానిని తినదగినదిగా చేయడానికి, చాలా సన్నని షీట్లు, రేకులుగా తగ్గించే స్థాయికి తీసుకువస్తారు.ఈ పొరలు చాలా సున్నితంగా, సన్నగా ఉంటాయి. అవి కొన్ని మైక్రోమీటర్ల మందం మాత్రమే ఉంటాయి. ఇది మానవ జుట్టు వెడల్పులో వెయ్యి వంతుకు సమానం. వాటి సున్నితత్వం ఎంతగా ఉందంటే, తేలికపాటి దెబ్బ కూడా వాటిని ఊడిపోయేలా చేస్తుంది. అందుకే అగ్రశ్రేణి చెఫ్‌లు, మిఠాయి తయారీదారులు వాటిని వంటలకు పూయడానికి తమ చేతులను ఉపయోగించరు.

బదులుగా ప్రత్యేక పట్టకార్లు లేదా మృదువైన బ్రష్‌లపై ఆధారపడతారు. ఈ సన్నని షీట్‌లను ఒకేసారి అనేక స్వీట్లను కప్పడానికి ఉపయోగిస్తారు. ఇవి సాధారణ ఆహారం కంటే కళలాగా కనిపిస్తాయి.తినదగిన బంగారం సాధారణంగా 24 క్యారెట్ల స్వచ్ఛమైనది. అంటే ఇందులో మలినాలు ఉండవు. తక్కువ క్యారెట్ లెక్కింపు ఉన్న బంగారం వినియోగానికి సురక్షితం కాదని నిపుణులు భావిస్తున్నారు. తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారంలో తరచుగా రాగి లేదా వెండి వంటి ఇతర లోహాలు ఉంటాయి. ఇవి తిన్నప్పుడు చికాకు లేదా ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయంటున్నారు వైద్య నిపుణులు. స్వచ్ఛమైన తినదగిన బంగారం %జు%175గా ధృవీకరించడం జరిగింది. ఇది వినియోగానికి సురక్షితమని నిర్ధారిస్తారు. ఆసక్తికరంగా, దీనికి రుచి, పోషక విలువలు లేవు. శాస్త్రీయంగా, ఇది శరీరం ద్వారా గ్రహించదు. మారకుండా విసర్జించడానికి కూడా వీలుకాదని వైద్య నిపుణులు చెబుతున్నారు.మార్కెట్లో ఈ షీట్ల ధర వాటి పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, 50%ఇ50ఎఎ% (మిల్లీమీటర్లు) కొలిచే 5 బంగారు రేకుల చిన్న ప్యాక్ దాదాపు 300 రూపాయలకు దొరుకుతుంది. అదే పరిమాణంలో 10 షీట్ల ప్యాక్ ధర దాదాపు 412 రూపాయలు ఉంటుంది. అదేవిధంగా, వివిధ బ్రాండ్లు, పరిమాణాలలో అనేక ప్యాక్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. 400 రూపాయల నుండి 600 రూపాయల వరకు పలుకుతుంది. ఈ చిన్న ప్యాక్‌లు ఆర్థికంగా చౌకగా అనిపించినప్పటికీ, 1 కిలోగ్రాము బంగారాన్ని నిల్వ చేయడానికి ఎన్ని మిలియన్ల షీట్‌లు అవసరమో ఊహించుకోండి. ఆ రేటుతో, 1 కిలోగ్రాము "తినదగిన బంగారం" ధర కోట్ల రూపాయలకు చేరుకుంటుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆహారాలలో ఒకటిగా నిలిచింది.

## ఈ పండు పోషకాల నిధి.. రాత్రంతా నానబెట్టి తింటే ఆ సమస్యలు రమ్మన్నా రావండోయ్..



ఐరన్ లోపంతో బాధపడేవారు అంజీర్ పండ్లను తినాలి.. ఎందుకంటే అవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అంజీర్ పండ్లను తినడం ద్వారా, మీరు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అంజీర్ లోని పోషకాలు, ఖనిజాలు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి.. అత్తిపండ్లు (అంజీర్)లో అనేకపోషకాలు దాగున్నాయి.. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఇనుము, రాగి అనేవి అంజీర్‌లో లభించే కొన్ని స్థూల.. సూక్ష్మపోషకాలు. ఇది శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుందని డైటీషియన్లు చెబుతున్నారు.ఉదయం ఖాళీ కడుపుతో రాత్రిపూట నీటిలో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల బరువు తగ్గుతారు. అంజీర్ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి.. కాబట్టి అవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.ఐరన్ (ఇనుము) లోపంతో బాధపడేవారు అంజీర్ పండ్లను తినాలి.. ఎందుకంటే అవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అంజీర్ పండ్లను తినడం ద్వారా, మీరు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు.అంజీర్ పండ్లు తినడం వల్ల మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. కాబట్టి మీరు రెగ్యులర్ గా అంజీర్ పండ్లు తినవచ్చు.. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

అత్తి పండ్లలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ కూడా కంట్రోల్ ఉంటుంది..అంజీర్ పండ్లు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. అధిక ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.అంతేకాకుండా శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పలు సమస్యలతో పోరాడటంలో సహాయపడుతుంది.అంజీర్ లోని పోషకాలు గుండె ఆరోగ్యం మెరుగుపడేందుకు సహాయపడతాయి.. ఎముకల ఆరోగ్యం కూడా బలోపేతం అవుతుంది.ఎలా తీసుకోవాలి..ప్రతి రోజూ ఉదయాన్నే నానబెట్టిన ఒక అంజీర్ పండు తినడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని డైటీషీయన్లు చెబుతున్నారు.అంతేకాకుండా.. కావాలంటే.. రాత్రిపూట పాలతో కలిపి తీసుకోవచ్చు.. ఎలా తిన్నా.. డబుల్ ప్రయోజనాలను పొందవచ్చు..

# భార్యతో కలిసి తొలి దీపావళి జరుపుకున్న చైతూ.. ఫోటోలు వైరల్!



అందులో భాగంగానే తాజాగా భార్యతో కలిసి తొలి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు తెలుస్తోంది. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలోకి కింగ్ నాగార్జున వారసుడిగా అడుగుపెట్టారు నాగచైతన్య. హిట్ ఫ్లాప్ తో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేస్తున్నారు. కానీ తండ్రికి తగ్గ స్టార్ స్టేటస్ అయితే లభించలేదు అని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా సినిమాల సంగతి పక్కన పెడితే.. వ్యక్తిగతంగా పలుమార్లు వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ప్రముఖ హీరోయిన్ సమంతను ప్రేమించి మరీ పెళ్లి చేసుకున్న ఈమె.. పెళ్లయిన నాలుగేళ్లకే విడాకులు ఇచ్చి ఆమెకు దూరం అయ్యారు. 2021లో విడాకులు తీసుకోగా.. 2022లో శోభితతో ఒక రెస్టారెంట్లో కనిపించి అనుమానాలకు ఆజ్యం పోశారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య ఏదో ఉందనే వార్తలు రాగా గత ఏడాది నిశ్చితార్థం చేసుకొని అందరిని ఆశ్చర్యపరిచారు. అన్ లిమిటెడ్ నవ్వులు ఇక అదే ఏడాది నవంబర్లో అన్నపూర్ణ స్టూడియోలో కుటుంబ సభ్యులు ,సన్నిహితుల మధ్య శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు నాగచైతన్య. ఇదిలా ఉండగా వివాహం జరిగిన తర్వాత శోభితతో పలు ఈవెంట్లకు, సినిమా ఫంక్షన్లకు, పెళ్లిళ్లకు హాజరవుతూ తెగ సందడి చేస్తున్నాడు నాగ చైతన్య. అందులో భాగంగానే తాజాగా భార్యతో కలిసి తొలి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు తెలుస్తోంది. భార్యతో కలిసి తొలి దీపావళి పండుగ అంటూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియా ద్వారా కూడా షేర్ చేసుకున్నారు. ఇందులో కుర్తీలో చాలా అందంగా ముస్తాబైన నాగచైతన్య.. అటు శోభిత కూడా పర్పుల్ డ్రెస్ లో మరింత అందంగా కనిపించింది. వీరిద్దరూ తమ ఇంట తొలి దీపావళి పండుగను జరుపుకున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అభిమానులు లవ్ ఎమోజీలతో కామెంట్ చేస్తున్నారు. నాగచైతన్య సినిమాల విషయానికొస్తే.. తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నాగచైతన్య.. ఇప్పుడు కార్తీక్ దండు దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఎన్సీ 24 అనే వర్కింగ్ టైటిల్ తో రాబోతున్న ఈ చిత్రం పాన్ ఇండియా పౌరాణిక థ్రిల్లర్ గా రాబోతున్నట్లు సమాచారం. ఇందులో స్పర్శ్ శ్రీనివాస కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. శోభిత ధూళిపాల విషయానికి వస్తే.. పేరుకే తెలుగమ్మాయి అయినప్పటికీ బాలీవుడ్ పరిశ్రమ ఈమెను బాగా ఆదరించింది. అక్కడే పలు చిత్రాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. పెద్దగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేని ఈమె.. ఎప్పుడైతే నాగచైతన్యతో ప్రేమలో పడిందో అప్పటినుంచి టాలీవుడ్ లో టాక్ ఆఫ్ ది టౌన్ ద మారిపోయింది. అప్పటినుంచి శోభిత పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్లోకి వచ్చేసింది. ఇక నాగచైతన్యను పెళ్లి చేసుకున్న తర్వాత ఇప్పుడు తెలుగు ఈవెంట్లలో సందడి చేస్తూ అందరిని అబ్బురపరుస్తోంది. త్వరలోనే తన కొత్త ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం.

# రవితేజ 'సార్'.. కచ్చితంగా అలా ఉండేది కాదు..!





కొన్ని కథలు రాసుకున్నప్పుడు ఒక హీరోకి అనుకుని తీరా అతనితో కుదరక వేరే హీరోతో చేసి సక్సెస్ కొడతారు. కొన్ని కథలు రాసుకున్నప్పుడు ఒక హీరోకి అనుకుని తీరా అతనితో కుదరక వేరే హీరోతో చేసి సక్సెస్ కొడతారు. అలానే రెండేళ్ల క్రితం వచ్చిన సార్ సినిమా కూడా డైరెక్టర్ వెంకీ అట్లూరి అసలు ఆ కథని ఒక హీరోకి రాసుకుంటే అది కాస్త ఆ హీరో వేరే కమిట్మెంట్ ల వల్ల మిస్ అవ్వడంతో ధనుష్ దగ్గరకి వెళ్లింది. ఐతే సార్ సినిమా వెంకీ అట్లూరి ముందు చెప్పింది ఎవరికంటే మన మాస్ మహరాజ్ రవితేజకి అని తెలుస్తుంది. లేటేస్ట్ గా మాస్ జాతర ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ లో భాగంగా వెంకీ అట్లూరి యాంకర్ గా రవితేజ స్పెషల్ చిట్ చాట్ చేశాడు. అన్ లిమిటెడ్ నవ్వులు రవితేజ అలాంటి డిఫరెంట్ అటెంప్ట్ చేసిన ప్రతిసారి.. అందులోనే సార్ కథ ముందు రవితేజ గారితో చేయాలని అనుకున్నా కానీ ఆయన డేట్స్ కుదరక ధనుష్ గారితో చేశా అన్నాడు వెంకీ. ఐతే రవితేజ తో సార్ వెంకీ ఈ అటెంప్ట్ ఎలా చేయాలని అనుకున్నాడన్న డౌట్ మొదలైంది. ఎందుకంటే రవితేజ అలాంటి డిఫరెంట్ అటెంప్ట్ చేసిన ప్రతిసారి కూడా అంతగా వర్క్ అవుట్ అవ్వలేదు. రవితేజ ఏరి కోరి చేసిన సినిమాలు.. స్పెషల్ ఇంట్రెస్ట్ తో చేసిన ప్రయత్నాలు కూడా మిస్ ఫైర్ అయ్యాయి. సార్ కథ.. కథనం కూడా గ్రిప్పింగ్ గా ఉంటాయి. ధనుష్ లాంటి నటుడు ఆ సినిమా చేశాడు కాబట్టి అతని మీద ఎలాంటి ఎక్స్ పెక్టేషన్స్ ఉండవు కాబట్టి వర్క్ అవుట్ అయ్యింది. ఐతే రవితేజ సార్ సినిమా చేసుంటే మాత్రం రవితేజ మార్క్ కామెడీ లేదు, మాస్ యాక్షన్ లేదు, ఎంటర్టైన్మెంట్ లేదని ఆడియన్స్ భావిస్తారు. రవితేజకి కొత్త కథలు.. ప్రయోగాలు చేయాలని ఉంటుంది. కానీ ఫ్యాన్స్ ఆయన్ను అలా ఎంటర్టైనింగ్ సినిమాలే చేస్తే చాలని అంటుంటారు. రవితేజ మాస్ జాతర సినిమాతో కంబ్యాక్.. ఐతే రవితేజ చేసిన కొన్ని ప్రయత్నాలు విఫలం అవ్వడం వల్ల ఇలా జరిగింది కానీ సార్ సినిమా రవితేజ చేసినా ఆయన ఎనర్జీ తోడై ఉండేదని కొందరు ఆడియన్స్ అంటున్నారు. మాస్ రాజా రవితేజ మాస్ జాతర సినిమాతో కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ధమాకా తర్వాత సరైన సక్సెస్ లేని రవితేజ మాస్ జాతర మీద చాలా నమ్మకంగా ఉన్నారు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కిన మాస్ జాతర సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగ వంశీ నిర్మించారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్ గా నటించింది.

# సిద్ధు 'తెలుసు కదా'.. 4 రోజుల్లో ఎంత రాబట్టిందంటే?




దీపావళి ఫెస్టివల్ కానుకగా ఆడియన్స్ ముందుకు తెలుసు కదా మూవీ రీసెంట్ గా వచ్చిన సంగతి తెలిసిందే. దీపావళి ఫెస్టివల్ కానుకగా ఆడియన్స్ ముందుకు తెలుసు కదా మూవీ రీసెంట్ గా వచ్చిన సంగతి తెలిసిందే. రొమాంటిక్, మ్యూజికల్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఆ సినిమాలో టాలీవుడ్ యంగ్ హీరో, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ లీడ్ రోల్ పోషించారు. కేజీఎఫ్ శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా సినిమాలో యాక్ట్ చేశారు. శ్రీనివాస్ రెడ్డి, హర్ష చెముడు కీలక పాత్రల్లో కనిపించగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందించారు. ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన తెలుసు కదా మూవీతో దర్శకురాలిగా మారగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. అక్టోబర్ 17వ తేదీన ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేశారు. అన్ లిమిటెడ్ నవ్వులు ఇప్పుడు నాలుగు రోజులకు గాను వసూళ్లు లెక్కలను మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా 16.3 కోట్ల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తెలుసు కదా మూవీ హవా చూపిస్తుందని, పెద్ద స్క్రీన్లపై ప్రత్యేకమైన ప్రేమకథను మిస్ అవ్వకండంటూ కోరుతూ పోస్టర్ రిలీజ్ చేశారు. అయితే మేకర్స్ చెప్పినట్లు తెలుసు కదా మూవీ ప్రత్యేకమైన స్టోరీ. కానీ చాలా మంది ఆడియన్స్ ను కన్ఫ్యూజ్ చేసింది. కథకు కనెక్ట్ అయిన వాళ్లకు మాత్రం సినిమా బాగా మెప్పించింది. యూత్ ను అలరించింది. దీంతో సినిమా మిక్స్ డ్ మౌత్ టాక్ అందుకుంది. మల్టీ లేయర్ నారేటివ్ వల్ల అందరికీ మూవీ కనెక్ట్ కాలేకపోయింది! మూవీలో సిద్ధూ ఓ అనాథ పాత్రలో వరుణ్ గా కనిపిస్తారు. తనకంటూ ఓ ఫ్యామిలీ కావాలని కోరుకునే ఆయన.. కాలేజీ రోజుల్లోనే రాగ (శ్రీనిధి శెట్టి)తో లవ్ లో పడతారు. అంతే కాదు ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. కానీ అది కుదరదు. రాగ అతడిని పెళ్లి చేసుకునేందుకు ఓకే చెప్పదు. ఆ తర్వాత పెళ్లి చేసుకుందామని సంబంధాలు వెతుకుతాడు. ఆ సమయంలో అంజలి (రాశీ ఖన్నా)తో మనసు కలవడంతో మ్యారేజ్ చేసుకుంటారు. పిల్లలు కందామంటే ఓ సమస్య వస్తుంది. రాగ మళ్లీ వరుణ్ లైఫ్ లోకి వస్తుంది. అసలేంటి ఆ సమస్య? రాగ ఎందుకు మళ్లీ వచ్చింది? ముందుకు ఎందుకు వదిలేసింది? ఆమె వల్ల అంజలి, వరుణ్ మధ్య ఏం జరిగింది? చివరకు ఏమైంది? అనేది మూవీ. మరి మీరు తెలుసు కదా చూశారా?

# శ్రీలీల లేడీ ఓరియేంటెడ్ అతడితోనా?

తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకూ తెలుగు సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు ఒక్కసారిగా వాటిని పక్కన బెట్టిన వైనం తెలిసిందే. టాలీవుడ్ కంటే పరభాషలకే అమ్మడు పెద్ద పీట వేసింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ కి వెళ్లింది. టాలీవుడ్ లో అగ్ర హీరోలతో అవకాశాల కన్నా బాలీవుడ్ లో కుర్ర హీరోలు ఉత్తమం అనుకుని ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే అక్కడ రెండు..మూడు సినిమాలు కమిట్ అయిన సంగతి తెలిసిందే. అలాగే కన్నడ, తమిళ చిత్ర దర్శక, నిర్మాతలకు సొగసరి రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. తెలుగు దర్శక, నిర్మాతలు తనకు టచ్ లో ఉన్నా? శ్రీలీల మాత్రం ఇతర భాషలకు టచ్ లో ఉండటం ఇంట్రెస్టింగ్. ఇటీవలే ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. కానీ వాస్తవానికి శ్రీలీలకు ఇంకా సోలోగా సత్తా చాటే స్టామినా లేదు. హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే ఎదుగుతోంది. ఇంకా స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరలేదు. అయినా సరే ఆ ఇమేజ్ తో సంబంధం లేకుండా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు ఒకే చెప్పింది? అంటే శ్రీలీల ఆలోచనలు ఎలా ఉన్నాయి? అన్నది అర్థం పడుతుంది. తనకు తానుగా స్వయంగా ఎదిగే ఆలోచన తనలో కనిపిస్తోంది. కేవలం స్టార్ హీరోల సరసన నటిస్తే వచ్చే ఇమేజ్ తో పని లేకుండా తనకు తానుగా సోలోగా ఎదగాలి అన్న తపన అమ్మడిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఉమెన్ సెంట్రి క్ చిత్రాన్ని లాక్ చేసింది. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో ఆ బాధ్యతలు తమిళ డైరెక్టర్ మిలింద్ రాజ్ తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఇతడు %-%కాదల్ టూ కల్యాణంఅవల్నెట్రికన్, ది విలేజ్, లాంటి చిత్రాలు డైరెక్ట్ చేసాడు. డైరెక్టర్ గా ఈ సినిమాలకు అతడికి మంచి పేరు తీసుకొచ్చాయి. అందులో ది విలేజ్ అన్నది హారర్ చిత్రం. మంచి విజయం సాధించింది. మిగతా మూడు వేర్వేరు జానర్ చిత్రాలు. వాటి రిలీజ్ తర్వాత డైరెక్టర్ గా మాత్రం మిలింద్ బిజీ కాలేదు. పదేళ్ల కెరీర్ లో నాలుగు సినిమాలకే పరిమిత మయ్యారు. అలాంటి డైరెక్టర్ని శ్రీలీల తెరపైకి తీసుకు రావడం విశేషం. ఈ నేపథ్యంలో మిలింద్- శ్రీలీల కాంబినేషన్ లో వచ్చేది హారర్ థ్రిల్లర్ చిత్రమా? లేక మరో జానరా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ప్రాజెక్ట్ డిస్కషన్ స్టేజ్ లో ఉందని మాత్రమే శ్రీలీల తెలిపింది. డైరెక్టర్ ఎవరు? అన్నది కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



# అఫిషియల్... రష్మిక సినిమాలో పుష్ప స్టార్



పుష్ప సినిమాలో కీలక పాత్రలో నటించిన స్టార్ నటుడు తారక్ పొన్నప్ప మరో క్రేజీ ప్రాజెక్ట్లో భాగం అయ్యాడు. పుష్ప సినిమాలో కీలక పాత్రలో నటించిన స్టార్ నటుడు తారక్ పొన్నప్ప మరో క్రేజీ ప్రాజెక్ట్లో భాగం అయ్యాడు. ఈ మధ్య కాలంలో ఈయన విలనిజంకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. అందుకే కన్నడ సినిమాలతో పాటు తెలుగులో వరుస ఆఫర్లను దక్కించుకుంటున్నాడు. కేజీఎఫ్ సినిమాతో నటుడిగా గుర్తింపు దక్కించుకున్న పొన్నప్ప నుంచి ముందు ముందు మరిన్ని సినిమాలు రాబోతున్నాయి. దీపావళి సందర్భంగా తాను నటించబోతున్న కొత్త సినిమాను పొన్నప్ప అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పొన్నప్ప నటించబోతున్న క్రేజీ ప్రాజెక్ట్గా చెప్పుకోవచ్చు. ప్రస్తుతానికి ఈ సినిమా గురించి షూటింగ్ అప్డేట్ లేదు, కానీ తాను సినిమాలో నటిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించడం ద్వారా పొన్నప్ప అందరి దృష్టిని ఆకర్షించాడు. అన్ లిమిటెడ్ నవ్వులు రష్మిక మందన్న హీరోయిన్గా మైసా... రష్మిక మందన్న హీరోయిన్గా రవీంద్ర పుల్లె దర్శకత్వంలో రూపొందుతున్న మైసా సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూ వచ్చాయి. మైసా లో రష్మిక లుక్కి అంతా కూడా ఫిదా అయ్యారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని, త్వరలోనే సినిమాను ముగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో చాలా స్పీడ్గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేవలం తెలుగు, హిందీ అని కాకుండా అన్ని భాషల్లోనూ ఈ సినిమా విడుదల కాబోతుంది. రష్మిక మందన్న నటిస్తున్న ఈ లేడీ ఓరియంటెడ్ యాక్షన్ థ్రిల్లర్ను పాన్ ఇండియా రేంజ్లో విడుదల చేయబోతున్నారు. అలాంటి పాన్ ఇండియా మూవీ లో రష్మిక మందనతో పాటు తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో నటించడం ద్వారా కెరీర్ కి మంచి ఊపు దక్కినట్లు అవుతుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో.. దేవర సినిమాలో తన నటనతో ఆకట్టుకున్న తారక్ పొన్నప్ప సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాడని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఆయన విలన్గానే కాకుండా లీడ్ రోల్స్ లోనూ నటించేందుకు ఆఫర్లు వచ్చాయట. కానీ ఈ నటుడు కథల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న కారణంగా ఆ సినిమాలను చేయలేదని తెలుస్తోంది. ఇప్పుడు రష్మిక మందన్న మైసా సినిమాలో నటించడం వల్ల తన స్టార్డంను ఈ నటుడు మరింతగా పెంచుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అన్ఫార్ములా ఫిల్మ్ బ్యానర్లో రూపొందుతున్న ఈ సినిమాకు జేక్స్ బెజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. మరిన్ని సినిమా ఆఫర్లు ఈ సినిమా తర్వాత వస్తాయనే ధీమాను ఈ నటుడు సన్నిహితుల వద్ద చెబుతున్నాడని తెలుస్తోంది. రష్మిక థామా సినిమా నేడే విడుదల రష్మిక మందన్న నేడు థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చి, భారీ వసూళ్లు నమోదు అవుతే వెంటనే మైసా సినిమా పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రష్మిక మందన్న పాన్ ఇండియా రేంజ్లో మరింత స్టార్డం దక్కించుకునే విధంగా ఈ సినిమా ఫలితం ఉంటుంది అని ఆమె అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి నటనతో రష్మిక తన సినిమా సినిమాకు స్థాయిని పెంచుకుంటుంది. కనుక మైసా సినిమా ఆమెకు మరో మైల్స్టోన్ మూవీగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే నిజం అయితే నటుడు తారక్ పొన్నప్ప సైతం మంచి ఇమేజ్ను మైసాతో దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.

Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.